www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

గురువారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 21, నవంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 172, పేజీలు: 12, వెల: రూ.5/-

## ఎన్డీఏకు జార్ఖండ్ జై

* పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ఎగ్జిట్ పోల్



**జార్ఖండ్, (వెలుతురు):** ఖనిజ సంపదకు నిలయమైన జార్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీఏ, 'ఇండియా' కూటములకు ప్రతిష్టాత్మకంగా మారాయి. 24 జిల్లాలు, ఐదు డివిజన్లు ఉన్న జార్ఖండ్ రాష్ట్రంలో 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఉత్తర భారత దేశంలోనే అధికంగా ఆదివాసీల మిగతా..2లో

## రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

* హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
* హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**హైదరాబాద్, (వెలుతురు న్యూస్):** హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. మిగతా..2లో

## జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త

* ప్రపంచంలో భారతదేశం పాత్రను బలోపేతానికి గణనీయమైన కృషి
* ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రశంసలు



**న్యూఢిల్లీ, (వెలుతురు న్యూస్):** బ్రెజిల్లో జరుగుతున్న జీ20 సదస్సులో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. భారత విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య మిగతా..2లో



## కేటీఆర్‌ను కలిసిన టీటీడీ చైర్మన్ నాయుడు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 20:** హైదరాబాద్ నందినగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వగృహంలో బుధ వారం టీటీడీ చైర్మన్ బీ ,ఆర్ ,నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ కు శ్రీ వెంకటేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, అదే సందర్భంగా కేటీఆర్ టీటీడీ చైర్మన్ నాయుడుని శాలువా కప్పి శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు.





"తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చిన ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి."

# కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సిందే..!

* అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్
* రుణమాఫీపై చర్చ చేద్దామా
* నీవెంత అభివృద్ధి చేశావో.. నేనెంత చేశానో చర్చిద్దాం
* వేములవాడ రాజన్ననూ మోసం చేసిన కెసిఆర్
* పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
* స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
* కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
* రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
* అందరి లెక్కలు తీస్తున్నాం... అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
* వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

**వేములవాడ,నవంబర్20 (వెలుతురు):** ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి మిగతా..2లో





## సిరిసిల్ల జిల్లాపై సీఎం వరాల జల్లు

* పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**వేములవాడ,నవంబర్20 (వెలుతురు):** రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకు స్థాపనలు, భూమి పూజలు చేసారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు మిగతా..2లో



## భూసేకరణ లేకుండా అభివృద్ధి అసాధ్యం

* అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్
* లగచర్లలో అధికారులపై దాడులు
* భూసేకరణ కుట్రలో కెటిఆర్ జైలుకే..
* వేములవాడ సభలో సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

**వేములవాడ,నవంబర్20 (వెలుతురు):** తెలంగాణలో సంచలనం సృష్టించిన వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభివృద్ధికి అడ్డుపడుతోందని.. లగచర్లలో కొందరిని ఉసిగొల్పి కలెక్టర్, అధికారులపై దాడులు చేయించాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డి కూడా మొలవని భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నా సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేస్తే.. రౌడీ మూకలను మిగతా..2లో



## గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

* హిమాచల్ సర్కార్ తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,నవంబర్20(వెలుతురు):** గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు. మిగతా..2లో



## కంప్యూటర్ యుగం వచ్చిన పుస్తకం విలువ పుస్తకానికే ఉంటుంది

* ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 20:** కంప్యూటర్ యుగం వచ్చిన కొత్త కొత్తగా టెక్నాలజీ పెరిగినప్పటికీ పుస్తకం విలువ పుస్తకానికి ప్రత్యేకంగా ఉంటుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగతా..2లో

## కేబీఆర్ పార్కు వద్ద ఎందుకు అరెస్టు చేశారు..?

* ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?
* నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

**హైదరాబాద్, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు



వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు? మిగతా..2లో



## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

* వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
* కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం
* మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**మహబూబ్‌నగర్,నవంబర్20(వెలుతురు న్యూస్):** సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త

**మొదటిపేజీ తరువాయి..**
జరిగిన భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగింది. దీనికి ముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తనను తాను రాష్ట్రపతి ప్రబోవోకు పరిచయం చేసుకున్నారు. అయితే దీని తర్వాత అధ్యక్షుడు ప్రబోవో ఇచ్చిన సమాధానం భారత విదేశాంగ మంత్రి అంతర్జాతీయ గుర్తింపును బహిర్గతం చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోతో తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు, ప్రెసిడెంట్ ప్రబోవో ఇలా బదులిచ్చారు, “మీరు నాకు తెలుసు, మీరు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందారు.” దీనిపై ఎస్.జైశంకర్ రాష్ట్రపతికి తల వంచుకుని సంతోషంగా పలకరించారు. జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు, భారతదేశ విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశం ప్రపంచ పాత్రను బలోపేతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు.ఇదిలావుంటే, ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇందులో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న జి20 సదస్సు సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ రాశారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైనదన్నారు.
వాణిజ్యం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా ఇతర రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఇద్దరు నేతలు చర్చలు జరిపారు.

## గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

**మొదటిపేజీ తరువాయి..**
. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్ముకునే పరిస్థితి మొస్తు! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతుందన్నారు. మరి తెలంగాణలో మీరు ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.

## కంప్యూటర్ యుగం వచ్చిన పుస్తకం విలువ పుస్తకానికే ఉంటుంది

**మొదటిపేజీ తరువాయి..**
ఈ గ్రంథాలయంలోని ఎందరో మంది పుస్తకాలు చదివి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ ఇతర రంగాలలో ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని గుర్తు చేశారు. గతంలో ఏదైనా సమాచారం కావాలన్నా, ఏదైనా విషయాలు తెలుసుకోవాలనుకున్నా లైబ్రరీ పైనే ఆధారపడవలసిన వస్తుందన్నారు. పదుల సంవత్సరాల కాలం పాటు భద్రంగా పుస్తకాలను, న్యూస్ పేపర్లను, సంవత్సర పత్రికలను భద్రంగా ఉంచారన్నారు. పుస్తకాల నుంచి జ్ఞానాన్ని ఇవ్వాలని ప్రారంభమైన గ్రంథాల వ్యవస్థ అని గుర్తు చేశారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మండల స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయిలో సైతం గ్రంథాల వ్యవస్థ పోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమాచారం కోసం కొన్ని నెలల తరబడి పుస్తకాలు వెతికిన సమాచారం దొరికేదన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా క్షణాల్లోనే సమాచారం దొరుకుతుందన్నారు. అదే రీతిలో లైబ్రరీ సైతం మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పుస్తకాల్లో ఉన్నటువంటి ఆలోచనలు మన మనసులోకి రావాలంటే అదే అదే రీతిలో మనం నడవడిక తోని సాధ్యమవుతుందన్నారు. లైబ్రరీకి కావాల్సిన ప్రతిపాదనను సిద్ధం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే, ఎంపీ నిధుల నుంచి కేటాయించి అభివృద్ధి చేద్దామన్నారు. కార్యక్రమంలో లైబ్రరీ శ్రీనివాస్.అశోక్ రెడ్డి. అంకాత్ రమేశ్. ముకుంద్.సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్ పార్కు వద్ద ఎందుకు అరెస్టు చేశారు..?

**మొదటిపేజీ తరువాయి..**
మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా? అని పీపీపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడికి గురైన అధికారుల గాయాలపై సరిగ్గా నివేదించలేదని.. తీవ్ర గాయాలైనట్లు రిపోర్ట్ ఇచ్చి.. చిన్న గాయాలైనట్లుగా రాశారని పేర్కొంది. నరేందర్‌రెడ్డి అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్‌రెడ్డి మాట్లాడారని పీపీ ధర్మాసనానికి తెలిపారు. ఈ దశలో పిటిషన్‌ను అనుమతిస్తే దర్యాప్తుపై ప్రభావం పై ప్రభావం చూపుతుందని.. రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేయాలని పీపీ కోర్టును కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో మొదట ఫార్మా సిటీ పెట్టాలని భావించిన ప్రభుత్వం ఆ తర్వాత.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారంటూ పలువురు రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయనను పోలీసులు హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తన రిమాండ్‌ని సవాల్ చేస్తూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**
కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న



వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాం. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్పాడేమో అనుకున్నాం కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి కోల్పోయారా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# కేటీఆర్ ఊచలు లెక్క పెట్టాల్సిందే..!

## సిరిసిల్ల జిల్లాపై సీఎం వరాల జల్లు

**మొదటిపేజీ తరువాయి..**
శ్రీకారం చుట్టారు. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేసారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూలవాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేసారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేపట్టారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేసారు. మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేసారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేసారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేసారు. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. వేములవాడలో రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈక్రమంలో ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. అనంతరం గుడి చెరువులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

**మొదటిపేజీ తరువాయి..**
కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది.
పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత



దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ◆ భూసేకరణ లేకుండా అభివృద్ధి అసాధ్యం

**మొదటిపేజీ తరువాయి..**
తయారు చేసి కలెక్టర్‌ను, అధికారులను కొట్టారు. కేసులు కడితే ఎందుకు కేసులు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్, హరీష్ రావు వైఖరిని కేసీఆర్ సమర్థిస్తున్నారా.. చెప్పాలన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం మీ ప్రభుత్వ హయాంలో భూ సేకరణ చేయలేదా, అలాగే ఇప్పుడు మేం కొడంగల్‌లో భూసేకరణ చేస్తే మీ కడుపు మంట ఎందుకని నిలదీశారు. గ్రామాల్లో మనకు ఉన్నా ఆత్మ గౌరవం భూమి అనే విషయం నాకు తెల్వదా.. కానీ భూ సేకరణ లేకుండా పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేస్తారు..? అభివృద్ధి జరగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి. భూ సేకరణలో భూమి కోల్పోయిన వారిని ఆదుకునేందుకు ల్యాండ్ రేట్‌కు మూడు రెట్లు పెంచి నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించా. కేటీఆర్ ఉరుకులాటను గమనిస్తూనే ఉన్నా.. ఇంకా ఎంత దూరం ఉరుకుతారో చూస్తా. భూ



సేకరణలో కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హాట్ కామెంట్స్ చేశారు.

# ఎన్డీఏకు జార్ఖండ్ జై

**మొదటిపేజీ తరువాయి..**
ప్రాబల్యం ఉన్న రాష్ట్రం జార్ఖండ్.
జేఎమ్ఎమ్, కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐఎమ్ఎల్ పార్టీలతో కూడిన ‘ఇండియా’ కూటమి, బీజేపీ, ఏజేఎస్యూ, జేడీ(యూ), ఎల్జీపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో పోటాపోటీగా తలపడ్డాయి. జార్ఖండ్ రాష్ట్రంలో ప్రస్తుతం జేఎమ్ఎమ్ నేతృత్వంలోని ‘ఇండియా’ కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై క్షేత్రస్థాయిలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ఎగ్జిట్ పోల్ నిర్వహించింది. ఎగ్జిట్‌పోల్స్‌లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ జార?ండ్లో అధికారం చేపట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 81 శాసనసభ స్థానాలున్న జార?ండ్లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ సీట్లు 41. బీజేపీ 42 నుండి 48 స్థానాలు, ఏజేఎస్యూ 2 నుండి 5 స్థానాలు, కాంగ్రెస్ 8 నుండి 14, జేఎమ్ఎమ్16 నుండి 23 స్థానాలు, ఇతరులు 6 నుండి 10 స్థానాలు పొందే అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలో తేలింది.
పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాల ప్రకారం.. బీజేపీ 42.1 శాతం, ఏజేఎస్యూ 4.6 శాతం, కాంగ్రెస్ 16.2 శాతం, జేఎమ్ఎమ్ 20.8 శాతం, ఇతరులు 16.3 శాతం ఓట్లు పొందనున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ ఉండే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో డివిజన్ల వారిగా పార్టీల బలాబలాలను అంచనా వేస్తే... కోల్హాన్ డివిజన్లో 2019 ఎన్నికల్లో జేఎమ్ఎమ్ ఆధిక్యత సాధించగా, ప్రస్తుతం బీజేపీ మెరుగ్గా కనిపిస్తున్నా ‘ఇండియా’ కూటమి ఇక్కడ గట్టి పోటీ ఇచ్చింది. బొగ్గు మైనింగ్ అధికంగా ఉండే నార్త్ చోటా నాగపూర్ లో ఎస్సీ జనాభా అధికం.
ఇక్కడ వామపక్షాలకు కొంత బలమున్నా, పట్టణ ప్రాంతాల్లో బీజేపీకి సానుకూలంగా ఉంది. కుర్మి సామాజికవర్గం ఇక్కడ అధికంగా ఉండడంతో ఏజేఎస్యూ కూడా బలంగానే ఉంది. సీపీఐఎమ్ఎల్ ఇక్కడ కీలకం కావడంతో, ఈ ప్రాంతంలో రెండు కూటముల మధ్య గట్టి పోటీ ఉంది. సౌత్ చోటా నాగపూర్ రీజియన్లో రాజధాని రాంచీ కీలకం. ముండా, ఓరన్లో ఎస్టీలు, లోహర్గడ్లో ముస్లింలు, సిండేగాలో క్రిస్టియన్ల ప్రభావం ఉంది.
రాంచీ, గుమ్లా జిల్లాలో బీజేపీకి సానుకూలంగా ఉండగా, ఈ ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో పోటాపోటీగా ఉంది. ఓబీసీలు అధికంగా ఉండే పాలాం ప్రాంతంలో గతంలో బీజేపీ మెరుగైన ఫలితాలు పొందింది. ఈ సారి కూడా అదే పునరావృత్తమయ్యే అవకాశాలున్నాయి. సంతాల పర్గాన ప్రాంతంలో గతంలో బీజేపీకి అనుకూల ఫలితాలు రాలేదు. ఈ సారి మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి.
ఎస్టీ సామాజికవర్గంలో సంతాల వర్గం కీలకం. సీఎం హేమంత్ సోరెన్, బీజేపీ సీనియర్ నేత బాబులాల్ మరాండీ సంతాల వర్గానికే చెందిన వారు. ప్రస్తుతం ఈ సామాజికవర్గంలో బీజేపీతో పోలిస్తే జేఎమ్ఎమ్కు కొంత అనుకూలంగా ఉంది. ముండా సామాజికవర్గం బీజేపీ వైపు ఉండగా, ఓరన్ సామాజికవర్గం బీజేపీ, కాంగ్రెస్ మధ్య చీలిపోయి ఉంది.
హెూ సామాజికవర్గం బీజేపీకి అనుకూలంగా ఉంది. ఎస్సీ సామాజికవర్గంలో పాశ్వాన్, బోక్తా వర్గాలు బీజేపీకి అనుకూలంగా ఉండగా, చమర్ వర్గం ‘ఇండియా’ కూటమి వైపు ఉంది. ఓబీసీలో కుర్మి సామాజికవర్గం కీలకం. గతంలో వీరు జేఎమ్ఎమ్కు అనుకూలంగా ఉండగా, ప్రస్తుతం ఏజేఎస్యూ వైపు ఉన్నారు. మరో సామాజికవర్గం బనియా బీజేపీ వైపు ఉన్నారు.
యాదవ్లు ఎన్డీఏ, ‘ఇండియా’ కూటమి మధ్య చీలి ఉన్నారు. 14 శాతంపైగా ఉన్న ముస్లింలు, 4 శాతంపైగా ఉన్న క్రిస్టియన్లు ‘ఇండియా’ కూటమికి అనుకూలంగా ఉన్నారు. అగ్రవర్ణాల్లో బ్రాహ్మిన్స్, రాజ్పుత్లు, కాయస్తులు బీజేపీకి అనుకూలంగా ఉన్నారు.

### ‘ఇండియా’ కూటమి ప్రచారాంశాలు :

ఎన్నికల ముందే జేఎమ్ఎమ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రభుత్వం తరఫున పలు సంక్షేమ పథకాలు ప్రకటించారు. ప్రధానంగా మహిళలను ఆకట్టుకునేందుకు ‘మాయి యోజన’ పథకం కింద మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇప్పటికే వారి ఖాతాల్లో చేరాయి. మరోసారి అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని రూ.2500కు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ఆదివాసీలను ఆకట్టుకునేందుకు వారిని ప్రత్యేక మతంగా గుర్తించాలని కోరుతూ జేఎమ్ఎమ్ ప్రభుత్వం ‘సర్నా’ కోడ్ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. విద్యుత్కు సంబంధించిన పాత బకాయిలను రద్దు చేయడంతో పాటు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రవేశపెట్టారు. ఈ పథకాలు ‘ఇండియా’ కూటమికి అనుకూలంగా మారాయి.

### ఎన్డీఏ కూటమి ప్రచారాంశాలు :

బీజేపీ బంగ్లాదేశీయుల అక్రమ వలసలను ప్రధాన ప్రచారాంశంగా ఎత్తుకుంది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని హిందూ, ఆదివాసీల ఓట్లను ఆకట్టుకునేందుకు ‘బాటేంగే తో కాటేంగే’ నినాదాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. కొన్ని చోట్ల ఈ ప్రచారం బీజేపీకి అనుకూలంగా కూడా మారింది. యూనిఫామ్ సివిల్ కోడ్ తో పాటు ఆదివాసీల సంస్కృతి, గుర్తింపు కాపాడుతామని ఎన్డీఏ ప్రచారం చేసింది.
రాష్ట్రంలో మహిళలకు ‘గోగో దీదీ యోజన’ పథకం కింద రూ.2100 అందజేస్తామని, దీపావళి, రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఉచిత ఎల్పీజీ సిలిండర్లు ఇస్తామని ప్రకటించింది. యువతకు 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, 2.1 మిలియన్ల కుటుంబాలకు నీటి కనెక్షన్లు కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కూటమిలో సీట్ల పంపకంతో పాటు అభ్యర్థుల ప్రకటన, పోల్ మేనేజ్మెంట్లో కూడా బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో ‘ఇండియా’ కంటే ఎన్డీఏకు సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. బీజేపీ జాతీయ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ప్రధానంగా అస్సాం సీఎం హేమంత్ బిశ్వ శర్మ జార్ఖండ్లో అన్నీ తాన్కె వ్యవహరించారు.
జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పీపుల్స్ పల్స్ సంస్థ 8120 శాంపిల్స్ తో ఎగ్జిట్ పోల్ సర్వే నిర్వహించింది. సంస్థ డైరెక్టర్ ఆర్. దిలీప్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ రీసెర్చర్లు జి.మురళీ కృష్ణ, ప్రదీప్, ఐ.వీ.మురళీ కృష్ణ శర్మ ఎగ్జిట్ పోల్ రిపోర్టును రూపొందించారు.

## రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

**మొదటిపేజీ తరువాయి..**
ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తి పోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు. హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, BHELలో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిఫాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది.
మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.

## ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలో వివాదం

### ఏడుగురు పోలీసులపై ఇసి వేటు

**న్యూఢిల్లీ,నవంబర్20(వెలుతురు న్యూస్):**
ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలకు సంబంధించి బుధవారం నాడు తలెత్తిన వివాదంపై ఎన్నికల కమిషన్ కొరడా ఝళిపించింది. సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పాల్పడిన ఏడుగురు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలిచ్చింది. సస్పెండైన వారిలో కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాలకు చెందిన చెరో ఇద్దరు అధికారులు, మొరాదాబాద్ నుంచి ముగ్గురు అధికారులు ఉన్నారు. అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు. ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు. ఫిర్యాదు అందితే వెంటనే విచారణ ఉంటుంది. దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుని




ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో తెలియజేయాలని కూడా ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, కతెహారి, ఖైర్, కుందర్కి, కర్హాల్, మజవాన్, మీరాపూర్, ఫుల్పూర్, సిషామౌ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. పోలీసు అధికారులు చట్టవిరుద్ధంగా ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు తనిఖీ చేస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. కొన్ని కమ్యూనిటీలను ఓటు వేయకుండా నిరోధిస్తున్నారని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, చాలాచోట్ల తాము ఫిర్యాదులు చేశామని, ఏమి చేసైనా సరే నెగ్గాలని బీజేపీ కోరుకుంటోందని, అధికార యంత్రాగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.



## సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులపై
# ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

- సమీక్ష సమావేశంలో పాల్గొన్న 32 శాఖల అధికారులు
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుపై స్పష్టత

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులపై 32 శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష సమావేశం బుధ వారం నిర్వహించి పలు సలహాలు, ఆదేశాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చారు.ఇందిరమ్మ రాజ్యం ,సబ్ ప్లాన్ చట్టం అమలుపై స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలును ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుందని అధికారులు సైతం సీరియస్‌గా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి విక్రమార్క సూచించారు,రీసెర్చ్ యూనిట్ ద్వారా అమలుపై అధ్యయనం చేయండంటూ ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో 32 శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## జైనథ్‌లోని ప్రాచీన లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రథోత్సవ కార్యక్రమానికి హాజరైన గేడెం నగేష్, పాయల్ శంకర్

**స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తిశ్రద్ధలతో కొనసాగిన స్వామివారి రథం ఊరేగింపులో పాల్గొన్నా ఎంపి, ఏమ్మెల్యే**

**ఆదిలాబాద్, వెలుతురు నవంబర్ 20:** జైనథ్ రథోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంపీ ఎమ్మెల్యే జైనథ్‌లోని ప్రాచీన లక్ష్మీనారాయణ స్వామి ఆలయ రథోత్సవ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు గేడెం నగేష్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ హాజరయ్యారు స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తిశ్రద్ధలతో కొనసాగిన స్వామివారి రథం ఊరేగింపులో పాల్గొన్నారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన అతి ప్రాచీనమైన లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డేడికేషన్ బీసీ కమిషన్‌ను కలిసిన
# బీసీ సంఘాల నేత కృష్ణయ్య

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డేడికేషన్ బీసీ కమిషన్ తో బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అధ్యక్షతన వివిధ బీసీ సంఘాల



ప్రతినిధులు కలిసి చర్చలు జరిపి అనేక అంశాలపై చర్చించి. అనంతరం డెడీకేషన్ బీసీ కమీషన్ చైర్మన్ కు వినతి పత్రాన్ని సమర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం తదితరులు పాల్గొన్నారు,

# సదర్ సమ్మేళనానికి ఆహ్వానం

**మునుగోడు వెలుతురు నవంబర్ 20:** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 22 శుక్రవారం రోజున సాయంత్రం 5:00 గంటలకు మునుగోడు మండల గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని హైదరాబాదులోని తన నివాసంలో గౌరవ మనుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారిని ఆహ్వానించిన మునుగోడు మండలం గొల్ల కురుమ సంఘం నేతలు



## పెబ్బేరు గోదామును
# తగలబెట్టిన దోషుల సంగతేంటి?

- ప్రమాదం జరిగి 7 నెలలైనా నేరస్తులను పట్టుకోని పోలీసులు
- గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం డ్రామా?
- పెద్దనేత వంచన చేరితే దోషులను పట్టుకోరా?
- పెబ్బేరు పోలీసుల తీరుపై డిజిపికి ఫిర్యాదు చేస్తాం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**పెబ్బేరు, వనపర్తి జిల్లా వెలుతురు నవంబర్ 20:** పెబ్బేరు మార్కెట్ గోదాంలో అగ్ని ప్రమాదం జరిగి 7 నెలలు గడిచినా నేటికీ నేరస్థులను ఇంకా పట్టుకోలేదని.. దోషులను ఎప్పుడు పట్టుకుని శిక్షిస్తారని బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అధికారులను ప్రశ్నించారు.

అగ్ని ప్రమాదానికి గురైన పెబ్బేరు మార్కెట్ యార్డు గోదామును, కాలిపోయిన సంచులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారిక లెక్కల ప్రకారం గోదాంలో 12.94 లక్షల గన్నీ బ్యాగులు నిల్వ చేయగా అగ్ని ప్రమాదంలో అవి కాలి పోయాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందని అన్నారు.

అదేవిధంగా 3 గోదాములు సైతం ఎందుకూ పనికి రాకుండా పోయాయని వాటి నిర్మాణానికి సైతం రూ.10 కోట్లు ఖర్చవుతుందని, వీటన్నింటికీ బాధ్యులెవరని, ఎందుకు వారిని శిక్షించడం లేదన్నారు. అధికారులను ప్రమాద ఘటన వివరాలు అడిగితే తమకు తెలియదని బుకాయిస్తున్నారని, గోదాంలో కరెంట్ కనెక్షన్ లేనందున షాట్ సర్క్యూట్ అవ్వటానికి కూడా వీలులేదన్నారు.

ఇన్స్యూరెన్స్ ఉందని దానికి క్లెయిమ్ పెట్టుకున్నామని అధికారులు చెబుతున్నారు కానీ అందులో 7 లక్షల మేర గన్నీ బ్యాగులు మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం జరిగిందన్న సమాచారం తమకు ఉందన్నారు. ఘటనకు 3 రోజులు ముందు డిఎస్ఓ సెలవుపై ఎందుకెళ్లారని, ఈ కేసు పోలీసులకు అప్పగించినా ఎందుకు ఇంత కాలం కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంలో ప్రెస్ మీట్లు పెట్టుకుంటేనే అరెస్టులు చేసిన పెబ్బేరు పోలీసులు.. దోషులెవరో తమకు తెలిసినా ఇన్ని రోజులుగా ఎందుకు మూగబోయారని అన్నారు.

ఇప్పటికైనా ఈ ఘటనకు కారుకులెవరో తేల్చకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రికి, రాష్ట్ర డీజీపీలను కలిసి వారికి సమస్యను విన్నవిస్తానని అన్నారు.

కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, నాయకులు, సితార వెంకటేశ్వర్లు, రాఘవేందర్, యాదగిరి, రమేష్, మ్యాదరి రాజు, నాగరాజు, పరుషరాముడు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

**బీసీ డెడికేటెడ్ కమిషన్ కలిసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 20:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావును కలిసి వినతపత్రం సమర్పించినట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని 55 శాతం పైగా ఉన్న బీసీలకు 18% రిజర్వేషన్లు కల్పిస్తున్నారని విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా బీసీల జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డెకరేషన్‌లో చెప్పినట్టుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కోరడం జరిగింది.

గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చేసిన లెక్కలు బయట పెట్టకపోగా 27% ఉన్నటువంటి స్థానిక సంస్థల లో బీసీ రిజర్వేషన్లను 18 శాతం కుదించి ఎన్నికల నిర్వహించడం జరిగింది గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కూడా సాకులు చెప్పకుండా 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని కోరడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్ రావులకోలు నరేష్ ప్రజాపతి నరసింహా నాయక్ చందు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం బీజేపీనే నెరవేర్చింది

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 20:** తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం ఎవరి దయో, దానమో కాదు 1200మంది అమరుల త్యాగాల ఫలమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు.మీరేంది ఇచ్చింది? మరొకడేంది తెచ్చింది?

ప్రధానమంత్రి మోదీ గురించి మాట్లాడే స్థాయి నా నీది? అంటూ సీఎం రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి మాట్లాడారు,వీధుల్లో ఒర్రితే దొంగ పిల్లి పులి అయితదా?గాడిద లెక్క ఓంర్ర పెడితే పులి గాంర్డింపు అయితదా? అంటూ ప్రశించారు,

ప్రధాని మోదీ దాకా ఎందుకు?

కిషన్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయా నీదా? ఆయన రాజకీయ చేసేనాటికి చెడ్డీ అయినా సరిగా యేసుకున్నావా రేవంత్ రెడ్డి? నువ్వు అంటూ వెంకటేశ్వర్లు మాటలు తూటాలను పేల్చారు,యాడికెళ్లి వచ్చినవో? ఎక్కడ ఎదిగినవో? ఏమేం జేసినవో చరిత్ర మరిచిపోయినవా? రేవంత్ రెడ్డి? అన్నారు.రాష్ట్రం ఖర్మకొద్దీ లాటరీ లెక్క నీకు సీఎం సీటు వచ్చింది?

ఎవడో సన్నాసి చేసిన పాపాలకు నీకు కలసొచ్చి సీటెక్కినవ్ విలువ కాపాడుకో. అని రేవంత్ రెడ్డి కి హితవు పలికారు,నువ్వంటున్నావ్ మా అమ్మ తెలంగాణ అని.

1200 మంది బలిదానాలు చేసుకుంటుంటే ఎక్కడ ఉంది మీ అమ్మ సోనియమ్మ? అంటూ వెంకటేశ్వర్లు ప్రశించారు,

ఆ నాడు తెలంగాణ ఎలా వచ్చిందో, ఎవరు ఇచ్చిందో ప్రజలు మరిచిపోయారు అనుకుంటున్నావా?

భాజపా లేకుండా సుష్మా స్వరాజ్ లేకుండా వచ్చిందా తెలంగాణ??అంటూ ఆయన విమర్శించారు,

ఎక్కడున్నవ్ ఆనాడు కణకణమండిన తెలంగాణ ఉద్యమంల నువ్వు రేవంత్ రెడ్డి?

ఎవడ్రా తెలంగాణ ద్రోహి?

ఆనాడైనా, ఈనాడైనా? భాజపా, మోదీ చెప్పింది ఒక్కటే. ఒక్క రక్తపు బొట్టు నేల రాలకుండా? ఒక్క ప్రాణం పోకుండా? మీ అమ్మ సోనియమ్మ తెలంగాణ ఎందుకు ఇవ్వలేక పోయింది? అని వెంకటేశ్వర్లు ప్రశ్నించారు,రేవంత్ రెడ్డి నోరు సంభాళించుకో ,భాష సంభాళించుకో

ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడంటూ వెంకటేశ్వర్లు మండిపడ్డారు, ఆరు గ్యారంటీలు ఎటుపాయే?

2లక్షల రూపాయల రుణమాఫీ ఎటుపాయే? రైతుభరోసా ఎటుపాయే? చెప్పు రేవంత్ రెడ్డి రుణమాఫీ జేసినవ? రైతుభరోసా ఇచ్చినవ? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించాడు,ఎవలు ఏం అడగట్లేదు? అడగొద్దనే గా నీ ఈ నాటకాలన్నీ? వీధుల్ల రంకెలన్నీ?

నువ్వు కూర్చున్నది సీఎం సీటు.

వీధిరౌడీవి కాదు,ఈ సీటు సూటయ్యేలా మాట్లాడు. నువ్వు అని రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి అన్నారు,

తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం ఎవరి దయో, దానమో కాదు,1200మంది అమరుల త్యాగాల ఫలం.

మీరేంది ఇచ్చింది? మరొకడేంది తెచ్చింది?ప్రధానమంత్రి మోదీ గురించి మాట్లాడే స్థాయి నా నీది?



వీధుల్లో ఒర్రితే దొంగ పిల్లి పులి అయితదా?గాడిద లెక్క ఓంర్ర పెడితే పులి గాంర్డింపు అయితదా?

ప్రధాని మోదీ దాకా ఎందుకు?

కిషన్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయా నీదా? ఆయన రాజకీయ చేసేనాటికి చెడ్డీ అయినా సరిగా యేసుకున్నావా రేవంత్ రెడ్డి? యాడికెళ్లి వచ్చినవో? ఎక్కడ ఎదిగినవో? ఏమేం జేసినవో చరిత్ర మరిచిపోయినవా? రేవంత్ రెడ్డి?రాష్ట్రం ఖర్మకొద్దీ లాటరీ లెక్క నీకు సీఎం సీటు వచ్చింది?

ఎవడో సన్నాసి చేసిన పాపాలకు నీకు కలసొచ్చి సీటెక్కినవ్ విలువ కాపాడుకో.నువ్వంటున్నావ్ మా అమ్మ తెలంగాణ అని.

1200 మంది బలిదానాలు చేసుకుంటుంటే ఎక్కడ ఉంది మీ అమ్మ... సోనియమ్మ

ఆ నాడు తెలంగాణ ఎలా వచ్చిందో, ఎవరు ఇచ్చిందో ప్రజలు మరిచిపోయారు అనుకుంటున్నావా

భాజపా లేకుండా

సుష్మా స్వరాజ్ లేకుండా వచ్చిందా తెలంగాణ... ఎక్కడున్నవ్ ఆనాడు కణకణమండిన తెలంగాణ ఉద్యమంల నువ్వు రేవంత్ రెడ్డి?

ఎవడ్రా తెలంగాణ ద్రోహి?

ఆనాడైనా, ఈనాడైనా? భాజపా, మోదీ చెప్పింది ఒక్కటే.

ఒక్క రక్తపు బొట్టు నేల రాలకుండా? ఒక్క ప్రాణం పోకుండా? మీ అమ్మ సోనియమ్మ తెలంగాణ ఎందుకు ఇవ్వలేక పోయింది?

రేవంత్ రెడ్డి నోరు సంభాళించుకో

భాష సంభాళించుకో

ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

ఆరు గ్యారంటీలు ఎటుపాయే2లక్షల రూపాయల రుణమాఫీ ఎటుపాయే,రైతుభరోసా ఎటుపాయే... చెప్పు రేవంత్ రెడ్డి రుణమాఫీ జేసినవ? రైతుభరోసా ఇచ్చినవ?

ఎవలు ఏం అడగట్లేదు? అడగొద్దనే గా నీ ఈ నాటకాలన్నీ? వీధుల్ల రంకెలన్నీ?నువ్వు కూర్చున్నది సీఎం సీటు. వీధిరౌడీవి కాదు. ఈ సీటు సూటయ్యేలా మాట్లాడు?

గులాం గిరి కాంగ్రెస్ కల్చర్... మీ బోటి బానిసలకు భాజపా ఏందో అర్థం గావాలన్నా వెయ్యి జన్మలు పట్టుంది రేవంత్ రెడ్డీ.గుర్తు పెట్టుకో బిడ్డ...ఏ మూసీ పేరు చెప్పి హైదరాబాద్‌ను ఆగం చేయాలని చూస్తున్నవో అదే మూసీలో మిమ్మల్ని మీ కాంగ్రెస్‌ను ప్రజలు బొందబెట్టే రోజులు దగ్గరనే ఉన్నాయి,మీ సోనియమ్మ మెచ్చుకోలు కావాలంటే ఏమైనా చేసుకో.పోతురాజు లెక్క వీధుల్లో కొరడాలతో ఒళ్లంతా వాతలు కొట్టుకో.

భాజపా జోలికి?ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ గురించి మాట్లాడే స్థాయి మాత్రం నీది కాదు.

నువ్వు మరో పది జన్మలు ఎత్తినా నీకు ఆ స్థాయి రాదు గుర్తు పెట్టుకో.

గులాం గిరి కాంగ్రెస్ కల్చర్, మీ బోటి బానిసలకు భాజపా ఏందో అర్థం గావాలన్నా వెయ్యి జన్మలు పట్టుంది రేవంత్ రెడ్డీ.గుర్తు పెట్టుకో బిడ్డ.

ఏ మూసీ పేరు చెప్పి హైదరాబాద్‌ను ఆగం చేయాలని చూస్తున్నవో, అదే మూసీలో మిమ్మల్ని మీ కాంగ్రెస్‌ను ప్రజలు బొందబెట్టే రోజులు దగ్గరనే ఉన్నాయి.మీ సోనియమ్మ మెచ్చుకోలు కావాలంటే ఏమైనా చేసుకో.పోతురాజు లెక్క వీధుల్లో కొరడాలతో ఒళ్లంతా వాతలు కొట్టుకో.

భాజపా జోలికి?ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ గురించి మాట్లాడే స్థాయి మాత్రం నీది కాదు.

నువ్వు మరో పది జన్మలు ఎత్తినా నీకు ఆ స్థాయి రాదు గుర్తు పెట్టుకో ఒక్క మినిస్టర్ నీతో ఉన్నరా??

పొడుగు మాటలు కాదు

మాటలు లావు చేతలు శూన్యం స్థాయి మించి మాట్లాడుతున్నావ్

జాగ్రత్తగా ఉండు.హైద్రాబాద్ రోడ్ల మీద ఉరికిస్తాం.చాన మంది ముఖ్యమంత్రులను చూసినం.నీ అహంకారాన్ని,నేలకు దించుతాం,మేము దండ యాత్ర మొదలుపెడితే ఇల్లు దాటలేవు బిడ్డా నోరు అదుపులో పెట్టుకో..

నువ్వు చేస్తున్న అరాచకాలు

నువ్వు చేస్తున్న దోపిడీలు అన్నీ లెక్కలు గట్టి.బయట పెడతాం బిడ్డ నీ దొరతనం అహంకారం మూసీల కలుపుతా మనీ కాసం వెంకటేశ్వర్లు అన్నారు.

# సంపాదకీయం

## ధాన్యం సేకరణలో ఏటా దగా!

ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా



కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్ధతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగు బడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానం అవలంబించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## కార్తీకంలో నిత్య దీపోత్సవాలు (ఆధ్యాత్మికం)

వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనది. ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని స్వామిజీలు ఉద్ఘాటించారు. ఏటా తిరుపతిలో అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం



నిర్వహిస్తారు. ఈ యేడు కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఇక తిరుమలతో పాటు, పద్మావతి అమ్మవారి దేవాలయ ప్రాంగణాల్లో నిత్యం దీపోతసవం కన్నుల పండువుగా సాగుతోంది. దపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుం దంటారు. పవిత్రమైన కార్తీక మాసంలో దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థిస్తున్నారు. దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందంటారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని కోరుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజున భక్తులతో దీప మంత్రం మూడుసార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో తిరుపతి ప్రాంగణం వెలుగుతో నిండిపోయింది.

# సమగ్ర కులగణనతోనే సమాజ గమనం

జనగణనలో కులగణన గత కొంత కాలం వాద, వివాదాలకు నెలవైంది. జనగణన జరగాల్సిందే కానీ, అందులో కులాలవారీగా గణన అక్కర లేదనే వాళ్ళున్నారు. అయితే కులగణన వల్లనే దేశ ప్రగతి అంటే ప్రజలందరి పురోగతి అర్థమవుతుందనే అభిప్రాయం బలంగా ఉంటే ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలుగా ఉన్న వాళ్ళు ఈ నినాదాన్ని ఎన్నికల హామీగా కూడా మార్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన ప్రధాన డిమాండ్‌గా, హామీగా ముందుకు తీసుకొచ్చారు. మన రాష్ట్రంలో గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కులగణన తమ తక్షణ కార్యక్రమంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందుకనుగుణంగానే గత కొన్ని రోజుల క్రితం కులగణనకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించింది.

ముందుగా బి.సి జనగణనగా భావించారు. కానీ అది ఇప్పుడు పూర్తి జనగణన జరుపుతామని నిర్ణయించారు.

నిజానికి కేవలం బి.సి జనగణన జరిపితే సామాజిక చిత్రం మనకు అర్థంకాదు. అన్ని కులాల, వర్గాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విషయాలతో కూడిన గణన జరగడం వల్ల సమగ్ర సమాజ గమనం అర్థం కాగలదు. తెలంగాణ రాష్ట్రం 1948కి ముందు హైదరాబాద్ సంస్థానంలో ఉండింది. ఇందులో తొమ్మిది తెలంగాణ జిల్లాలు ఉండేవి. అందులో ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలు లేవు. అయితే రంగారెడ్డి జిల్లాకు బదులుగా అత్రాఫ్ ఇ బాల్దా అనే పేరుతో ఒక ప్రత్యేకమైన జిల్లా ఉండేది. ఇది పూర్తిగా నిజాం నవాబుల ప్రత్యక్ష ఏలుబడిలో ఉండేది. మిగతా జిల్లాల్లో జాగీర్దార్లు, జమీందారుల పాలన ఉండేది. హైదరాబాద్ స్వతంత్ర సంస్థానంలో స్వతంత్రంగా ఉండేది.

అయితే కొన్ని విషయాల్లో బ్రిటిష్ ఇండియా విధానాలను అనుసరిస్తుండేది. అందులో ఒక సెన్సస్ (జనగణన) బ్రిటిష్ ఇండియాలో జనగణన 1881 నుంచి క్రమం తప్పకుండా ప్రతి పది సంవత్సరాల కోసారి జరిగేది. అదే విధానాన్ని హైదరాబాద్ అమలు చేసింది. 1881 కి ముందు అంటే బ్రిటిష్ ఇండియాలో మొట్టమొదటి సారిగా 1802లో ఢాకాలో సెన్సస్ (జనగణన) నిర్వహించారు. ఆ తర్వాత వివిధ పట్టణాల్లో, వివిధ సందర్భాల్లో వివరాలను సేకరించారు. 'సెన్సస్' అనేది లాటిన్ పదం. దాని అర్థం అంచనా.

నిజానికి 'సెన్సస్' అంటే కేవలం జనగణన మాత్రమే కాదు. వనరులు, పశుసంపద, నీటి వనరులు, భూములు, పరిశ్రమలు, అడవులు ఇంకా అనేక రకాలైన విషయాలు ఇందులో ఉంటాయి. అయితే, సెన్సస్ అనే పదాన్ని జనగణన అనే పదానికి పర్యాయపదంగా వాడుతున్నాం. 1881 నుంచి జనాభా లెక్కలు క్రమ పద్ధతిలో మొదలైనప్పటికీ, 1931 లో మాత్రమే కులగణన జరిపారు. అందులో ముందు మతాలకు సంబంధించిన లెక్కలు ఉండేవి. 1911 నుండి ఆనాడు అంటరాని కులాలుగా పిలువబడుతున్న కులాలను ఒక ప్రత్యేక కేటగిరి కింద నమోదు చేశారు.

హైదరాబాద్ రాజ్యం దళిత నాయకుడుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన భాగరెడ్డి వర్మ నాయకత్వంలోని ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ అభ్యర్థన మేరకు ఇక్కడ ఉన్న మహర్, మాల, మాదిగ కులాలను ఆది హిందూవులని ప్రత్యేకంగా నమోదు చేశారు. భారతదేశంలో లాగానే హైదరాబాద్‌లో కూడా 'సెన్సస్'లో కులగణన జరిగింది. అందులో దాదాపు 44 హిందూ కులాలను, రెండు ఆది




హిందూ కులాలను, ఆరు ఆదివాసీ తెగలను నమోదు చేశారు.

1931 సంవత్సరంలో జరిగిన జనగణనలో కులగణన చాలా విషయాలను నమోదు చేసింది. వారి జీవన విధానం, అక్షరాస్యత, జీవనోపాధి, ఉద్యోగాలు, వివాహ వ్యవస్థలను ఇందులో పేర్కొన్నది. అంతేకాకుండా మతపరమైన, భాషాపరమైన వివరణ, జనన, మరణాలకు సంబంధించిన విషయాలను పొందుపరిచారు. బ్యాంకులు, పరిశ్రమలు వాటి యాజమాన్య వివరాలు కూడా ఇందులో వివరించారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో జరగబోయే కులగణన గురించి చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అందులో ఎవరి జనాభా ఎంత ఉంటుందో తెలుస్తుందనే ఉత్సుకత చాలా మందిలో ఉంది. అయితే 1931 లో ఆ వివరాలన్నింటినీ జనగణనలో నమోదు చేశారు.

అప్పుడున్న తొమ్మిది జిల్లాలు, హైదరాబాద్, అత్రాఫ్ ఇ బాల్దా, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో జనాభా 75,54,598. అందులో ప్రధాన కులాల జనాభా, వారి శాతాన్ని మనం ఇందులో పరిశీలించవచ్చు. బ్రాహ్మణులు 1,43,659, ఇది మొత్తం జనాభాలో 1.90 శాతం. వైశ్య జనాభా 2,24,660, వీరి శాతం 2.97. అదే విధంగా కాపు జనాభా 7,94,043 కాగా, వీరి శాతం 10.51 శాతం. ఇక్కడ గమనించాల్సిందేమంటే 1931 జనాభా లెక్కలో రెడ్ల ప్రస్తావన లేదు. అందరూ కాపులుగానే చెప్పుకున్నారు. వెలమల జనాభా 51,988 కాగా, వారి శాతం 0.68 గా పేర్కొన్నారు. ఇక ఇప్పుడు మనం పిలుచుకుంటున్న ఒబిసి కులాల్లో తెలగ ఒకటి. ఇందులో రెండు కులాలను చేర్చారు. ఒకటి మాత్రాసి, రెండోది మున్నూరు. మున్నూరు అని అన్నారు కానీ మున్నూరు కాపు అనలేదు. వారిద్దరి జనాభా 8,59,874, వారి శాతం 11.38 శాతం. అదే విధంగా కలాల్ అంటే గౌండ్లు. వారి జనాభా 3,73.341 కాగా, వారి శాతం 4.94. మరొక ప్రధాన ఒబిసి కులం. యాదవులు వారి జనాభా 5,10,576, జనాభా శాతం 6.75. అంతేకాకుండా కురుమలను వేరుగా చూపెట్టారు. వారి జనాభా 1,64,075, జనాభా శాతం 2.17 అని పేర్కొన్నారు. వీరితోపాటు, పద్మశాలీలను జులాహిలుగా నమోదు చేశారు. ఇందులో సాలె, దేవాంగులను చేర్చారు. వారి జనాభా 2,95,445 కాగా, జనాభా శాతం 3.91గా నమోదయింది.

ఇక ఈ రోజు మనం ఎస్‌సి కులాలుగా చెప్పుకుంటున్న ఆది హిందువులలో మాల, దాని ఉప కులాల జనాభా 4,81,722 కాగా, జనాభా శాతం 6.37, మాదిగ, దాని ఉప కులాల జనాభా 7,72,680 అయితే జనాభా శాతం 10.22 శాతం నమోదు చేశారు. ఆదివాసుల్లో గోండుల జనాభా 1,11,367 అయితే దాని జనాభా శాతం 1.47 కాగా, లంబాడాల జనాభా 2,02,423 అయితే జనాభా శాతం 2.67.

ఇందులో కొన్ని ఆసక్తికరమైన విషయాలు కూడా ఉన్నాయి. బోగం అనే పేరుతో ఒక కులం నమోదైంది. దాని జనాభా దాదాపుగా లేదు. అయితే ఈ రోజు ఆ సామాజిక వర్గం ఉనికిలో లేదు. రాబోయే కుల గణనలో ఆ కులం పేరు ఉండే అవకాశం లేదు.

మరొక కులం తెలి అందే గాండ్లు నూనె తీసే వాళ్ళు. గత ముప్పై సంవత్సరాల క్రితం గ్రామాల్లో గానుగతో నూనె తీసే వృత్తి కనుమరుగైంది ఈ కుల గణనలో ఆ సామాజిక వర్గం ఉనికి ఎట్లా ఉంటుందో చూడాలి.

ఇక ఆనాడు అక్షరాస్యత విషయానికి వస్తే, బ్రాహ్మణుల్లో అక్షరాస్యత అధికంగా ఉంది. మొత్తం జనాభాలో ఈ కులం శాతం కూడా చాలా తక్కువ. బ్రాహ్మణులలోనే అక్షరాస్యత 47.8 శాతం, అందులో స్త్రీల శాతం 4.67, కాపుల్లో 0.30, కోమట్లలో 16.42 శాతం, వెలమల్లో 14.44 శాతం మిగతా ఏ కులంలో కూడా ఒక్క శాతం దాటలేదు. తెలంగాణలో కులగణన జరిగిన తర్వాత 1931 జనాభా లెక్కలతో సరిపోల్చుకుంటే ఈ వందేళ్లలో జరిగిన ప్రగతి మనకు అర్థం కాగలదు. ఇటువంటి విస్తృతమైన కులగణన 1931 తోనే ఆగిపోయింది. మళ్ళీ వందేళ్ళ తర్వాత ఇప్పుడు మనం దానిని చూడబోతున్నాం. జనాభా లెక్కల్లో కుల గణన వల్ల ఆర్థిక, సామాజిక రంగాల్లో ఏఏ కులాలు ఎటువంటి ముందడుగు వేశాయి. ఏఏ కులాలు వెనుకబడిపోయాయి అనే విషయాలు మనకు అర్థమవుతాయి. చాలా కుల సంఘాలు తమ తమ కులాల జనాభాను ఎక్కువ చేసి చెప్పుకోవడం అలవాటైంది. దానితో అటువంటి పొరపాట్లకు తెరపడగలదు. గత చరిత్రను అర్థం చేసుకోవడానికి, వర్తమానాన్ని సరిచూసుకొని, భవిష్యత్తు నిర్మించుకోవడానికి వీలుగా 1931 జనాభా లెక్కల సారాన్ని మీ ముందు చాను.

# అదుపులేని ఆహార ద్రవ్యోల్బణం

దేశంలోని ఆహార ద్రవ్యోల్బణం ఈ ఏడాది జులైలో 5.4 శాతానికి, ఆగస్టులో 5.6 శాతానికి 13 నెలల దిగువ స్థాయికి మందగించినప్పటికీ, సెప్టెంబర్ వచ్చేసరికి అమాంతంగా 9.2 శాతానికి పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. గ్రామీణ, పట్టణ, జాతీయ స్థాయిలో జనాభా వినియోగించే ఆహార వస్తువుల రిటైల్ ధరల్లో మార్పులు బట్టి వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ సిఎఫ్‌పిఐ) ఆధారంగా గత జులై, ఆగస్టు నెలల్లో ద్రవ్యోల్బణం మందగించినట్టు అంచనాగా తేలింది. జూన్‌లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 5.08 శాతంగా నమోదైంది. కూరగాయల ధరలు జులైలో 6.8 శాతం, ఆగస్టులో 10.7 శాతం పెరగ్గా, సెప్టెంబర్‌లో 35.9 శాతం ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ అత్యధిక ఆహార ద్రవ్యోల్బణం కొనుగోలు శక్తి అంతగాలేని బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పప్పుధాన్యాలు సంబంధిత ఉత్పత్తుల ధరలు 2022 ఆగస్టు నుంచి రెండేళ్లుగా 7 నుంచి 17 శాతం స్థాయిలో స్థిరంగా ఉన్నప్పటికీ, 2023 జూన్ నుంచి 10 నుంచి 21 శాతం స్థాయిలో రెండంకెల వరకు పెరగడం ప్రారంభించాయి. కందులు, శనగలు, మినుములు, ధరలు బాగా పెరిగాయి. అదే విధంగా 2023 జులై నుంచి కూరగాయల ధరలు 20 శాతం కన్నా ఎక్కువగా అమాంతంగా పెరుగుతున్నాయి. మరోవైపు ఖాద్యతైలాలు (వంట నూనెలు) నెయ్యి వంటి ధరలు అత్యధిక స్థాయిలో 2023 ఫిబ్రవరి నుంచి పెరుగుతున్నాయి. దిగుమతుల సుంకాలు స్వల్పంగా తగ్గించడంతో వీటి దిగుమతులు కాస్తా పెరిగాయి. 2024 సెప్టెంబర్ నుంచి ఖాద్య తైలాలు, కొవ్వు పదార్థాల ధరలు 2.5 శాతం వరకు పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపు సెప్టెంబర్ 14 నుంచి అమలు లోకి రావడంతో వంట నూనెలు, కొవ్వు పదార్థాల ధరలు రానున్న నెలల్లో మరీ ఎక్కువగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. గత ఐదేళ్ల లో శనగల దిగుమతులను నియంత్రించి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో ముఖ్యమైన పప్పుధాన్యాలు, చమురు గింజల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) లను 20 శాతం వరకు గణనీయంగా పెంచారు. అయితే పెసలు, నూనె గింజలు, ఆవాలు, సొయాబీన్ సాగు విస్తీర్ణం మాత్రమే క్రమంగా 13 శాతం, 34 శాతం, 9 శాతం పెరిగింది. అదే సమయంలో మిగతా ముఖ్యమైన పప్పుధాన్యాలు, నూనె గింజలు, సాగు విస్తీర్ణం తగ్గిపోయింది.

202425 ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన పప్పుధాన్యాలు, నూనె గింజలు, కనీస మద్దతు ధర 6 నుంచి 8 శాతం వరకు పెరిగింది. అయినా కొన్ని ఎంపికైన పంటల ఉత్పత్తిలో పురోగతి 2024 అక్టోబర్ 7 వరకు పరిమితంగానే ఉంది. అందువల్ల సాగు విస్తీర్ణంపై కనీస మద్దతు ధర ప్రభావం అంతగా కనిపించక అనిశ్చితి ఏర్పడింది. దీంతో ఉత్పత్తులు కూడా ఆశించినంతగా పెరగలేదు. ప్రధానమైన పప్పు ధాన్యాలు, వేరుశెనగ, శనగలు, పత్తి పంటలతో పోల్చుకుంటే కందిపప్పు, శనగలు, మినుములు, సొయాబీన్, పొద్దు తిరుగుడు ఉత్పత్తులు గత నాలుగు దశాబ్దాలుగా స్తంభించి పోయాయి. వీటి సాగు నీటిపారుదల లేని, మామూలు భూములకే పరిమితమైంది. ఖరీఫ్ సీజన్‌లో పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం మితంగా 7 శాతం వరకు విస్తరించగా, నూనెగింజల సాగు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కేవలం 2.7 శాతమే పెరిగింది.

ప్రధాన పప్పుధాన్యాల్లో కందిపప్పు, పెసలు, సాగు విస్తీర్ణం



మాత్రం బాగా పెరిగింది. మినుములు సాగు 8 శాతం వరకు పెరిగింది. ఇక నూనె గింజల సాగును పరిశీలిస్తే వేరుశెనగ సాగు మాత్రం 9 శాతం వరకు పెరగ్గా, సొయాబీన్ సాగు అక్టోబర్ 7 వరకు కేవలం 2.5 శాతం మాత్రమే పెరగడం గమనార్హం. పంటలను కనీస మద్దతు ధరకు ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో నూనెగింజలు, పప్పుధాన్యాల సాగు వైపు రైతులు దృష్టి పెట్టడం లేదు. గత రెండేళ్లుగా నూనెగింజలు ముఖ్యంగా సొయాబీన్, పొద్దుతిరుగుడు సాగు బాగా పడిపోయింది. వీటి హోల్‌సేల్ మార్కెట్ అంతగా అనుకూలం లేదు. ప్రపంచ మార్కెట్‌లో పప్పుధాన్యాల లభ్యత పరిమితంగా ఉండటంతో పప్పుధాన్యాల దిగుమతులు కొంచెం పెరిగే అవకాశం కనిపిస్తోంది. వాతావరణ మార్పులకు తగ్గట్టు సాంకేతిక విధానాలు, ఇతర ప్రక్రియలు అవలంబించి పంటల దిగుబడులను మరింత పెంపొందించడం తప్పనిసరి. నేల, నీరు తదితర సహజ వనరులను చాలా పొదుపుగా సమర్థంగా వినియోగించుకుంటేనే సత్ఫలితాలు వస్తాయి. అలాగే రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా మార్కెటింగ్ విధానాలు రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడం కూడా ఎంతో అవసరం.

# కమ్ముతున్న వాయు కాలుష్యం

శీతాకాలం సమీపిస్తుండటంతో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మళ్లీ వాయు కాలుష్యానికి స్వాగతం ఇస్తున్నాయి. గత నెల ప్రధాని కార్యాలయం ఈ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. వాహనాల కాలుష్యంతోపాటు, రోడ్లు, నిర్మాణాల దుమ్ముధూళి, ఘనవ్యర్థాల నిర్వహణ ఇవన్నీ గత కొన్నేళ్లుగా వాయు కాలుష్యానికి దారి తీస్తున్నాయని చర్చించారు. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను మండించడం పెద్ద సమస్యగా తయారైంది. అక్టోబర్, నవంబర్ నెలలో కాలుష్యంలో 40% ఈ పంట వ్యర్థాలే కారణమవుతున్నాయి. ఈ ఏడాది పంజాబ్‌లో 19.52 మిలియన్ టన్నులు, హర్యానాలో 8 మిలియన్ టన్నుల వరి వ్యర్థాలను దగ్ధం చేస్తారని అంచనా.

అయితే ఈ రెండు రాష్ట్రాలూ ఈ ఏడాది పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా నివారిస్తామని హామీ ఇచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో సుప్రీం కోర్టు ఈ పంట వ్యర్థాల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా పూర్తిగా నిలువరించాలని ఆదేశించింది. ఈ ఏడాది రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా కేంద్రం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తోంది. 2023 పంటకోతల సీజన్‌లో పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధం సంఘటనలు 2022 తో పోలిస్తే 59% తగ్గాయి. అలాగే హర్యానాలో 2023లో 40% తగ్గాయి. కానీ ఉత్తరప్రదేశ్‌లో మాత్రం పంటవ్యర్థాల దగ్ధం సంఘటనలు 30% పెరగడం గమనార్హం. ఈ సమస్య నివారణకు ఆర్థిక రాయితీలు కల్పించడం, ఇతర చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పంట వ్యర్థాలను 11.5 మిలియన్ టన్నుల వరకు దగ్ధం చేయకుండా పొలాల్లోనే వాటిని వినియోగించడం, మిగతా వ్యర్థాలను బయటకు తరలించడం చేస్తామని పంజాబ్ పేర్కొంది.

దీంతో పాటు 2 మిలియన్ టన్నుల వరిగడ్డి వ్యర్థాలను ఎన్‌సిఆర్ రీజియన్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లలో మండించడానికి వినియోగిస్తున్నారు. అంటే వరిగడ్డి వ్యర్థాలను గుళికలుగా తయారు చేసి కార్బన్ వనరుగా



వినియోగిస్తుంటారు. అయితే దీనికి కావలసిన యంత్రాలు రైతులకు అందుబాటులో లేవు. విద్యుత్ ప్లాంట్లలో పంట వ్యర్థాలను వినియోగించడం ఒక పరిష్కార మార్గమే అయినప్పటికీ, పొలం నుంచి పవర్‌ప్లాంట్‌కు ఈ వరిగడ్డి గుళికలను రవాణా చేసే వ్యవస్థ లేదు. పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన విధానాలు పాటించకపోవడం రైతులకు నష్టాలకు దారితీస్తోంది. సీజన్‌లో రెండు పంటలు వేస్తేనే కానీ తమకు నష్టాలు తీరవన్న ఉద్దేశంతో రైతులు వరిగడ్డిని దగ్ధం చేసి గోధుమ పంట సాగుకు సమాయత్తం అవుతుంటారు. అదే పంట వ్యర్థాల దగ్ధానికి దోహదమవుతోంది. వరికి బదులుగా పెసర వంటి పప్పు ధాన్యాల సాగును చేపట్టినా గిట్టుబాటు ధర లభించడం లేదు.

అందువల్ల చేసేది లేక వరిని సాగు చేయవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. వరిగడ్డి దగ్ధం వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేస్తేనే కానీ సత్ఫలితాలు రావు. ఢిల్లీలో గత ఏడాది రికార్డు స్థాయిలో వాయు నాణ్యతా ప్రమాణాలు పడిపోయాయి. మళ్లీ గత కొన్ని రోజులుగా వాయు నాణ్యత క్షీణిస్తోంది. గత మూడు నెలల్లో మొదటిసారి ఎక్యుఐ (వాయు నాణ్యత ప్రమాణాలు) 200 నుంచి 300 మధ్యకు చేరుకుంది. ఐక్యుఎయిర్ 2023 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కాలుష్య దేశాల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. దేశంలో సగటున క్యూబిక్ సెంటీమీటర్‌కు ఎయిర్‌బోర్న్ పర్టిక్యులర్ మేటర్ (ఎం.పి) 2.5 మైక్రోగ్రామ్స్ గాను, గాఢత 54.4 మైక్రోగ్రామ్స్ గాను కొనసాగుతోంది.

గాలిలో కాలుష్యానికి కారణమయ్యే వివిధ రకాల వాయువులు, రసాయనాల మిశ్రమాన్ని ఎంపిగా పేర్కొంటారు. వాయు కాలుష్యం కారణంగానే మన దేశంలో సగటున సంవత్సరానికి రూ. 2.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని నివేదికలు చెబుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో ఇది 1.36 శాతం. వాహనాల నుంచి పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, రసాయన వాయువులు, పరిశ్రమల నుంచి వెలువడే సల్ఫర్‌డైయాక్సైడ్, కార్బన్ డైయాక్సైడ్ కాలుష్యాలతో వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. పంట వ్యర్థాలను దగ్ధం చేయడంతో శీతాకాలంలో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు, గుండెజబ్బులు, అకాల మరణాలు సంభవిస్తున్నాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ప్రస్తుతం వాయు నాణ్యత పిఎంను 2.5 కంటే తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యంలో కనీసం 20నుంచి 40 శాతం వరకైనా 2026 నాటికి సాధించవలసి ఉంది. ఈ మేరకు లక్ష్యాలను సాధించకపోతే ఢిల్లీలో ఎవరూ నివసించలేని దుర్భర పరిస్థితి దాపురిస్తుంది.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని
# పెంపొందించుకోవాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్‌పల్లి, నవంబర్ 20 (వెలుతురు):**
ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు అనిల్ రెడ్డి నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం, అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దొడ్ల రామకృష్ణ, ప్రదీప్ రెడ్డి, శ్రీధర్, ప్రభాకర్, శ్రీకాంత్, మల్లేష్, అనిల్, ఉమామహేశ్వర్ రెడ్డి, బాలేష్ తదితరులు ఉన్నారు.

## సీపీ ఆనంద్ ఇంట్లో సమగ్ర సర్వే
# నిర్వహించిన అధికారులు

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 20:**



హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ సీపీ సీవీ ఆనంద్ స్వగృహంలో బుధవారం నాడు అధికారులు సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ తమ కుటుంబ సభ్యుల వివరాలను అధికారులకు అందజేశారు. అధికారుల నుంచి నగరంలో సర్వే ఏవిధంగా జరుగుతుందో సీపీ ఆనంద్ తెలుసు కున్నారు. ఈ సర్వే కార్యక్రమంలో ఏన్యూమరేటర్ నీరజ, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఏఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మార్కెట్ కమిటీ
# ఛైర్మన్‌గా కృష్ణా నాయక్

**ఎల్.బి.నగర్,నవంబర్ 20 (వెలుతురు):**
మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ,వైస్ ఛైర్మన్ కు క్యాడర్ ఆమోదం పొందే విధంగా ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నేతలతో చర్చించి తుది నిర్ణయం



తీసుకున్నామని కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి తెలిపారు, బుధవారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం కార్య కర్తలతో కిక్కిరిసిపోయింది. కాగా మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కృష్ణా నాయక్, వైస్‌ఛైర్మన్‌గా చాకలి యాదయ్యకు రెండు మండలాల నాయకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఆమోదం తెలిపారు. త్వరలోనే మహేశ్వరం మార్కెట్ కమిటీ పాలక మండలి ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన తెలిపారు, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని కలిసి మహేశ్వరం మార్కెట్ కమిటీ ఆమోదం కోసం అనుమతి తీసుకొంటామన్నారు.

## సోలార్ సహాయంతో
# గుడిసెలో విద్యుత్ వెలుగులు

**హయత్ నగర్, నవంబర్ 20 (వెలుతురు):**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్–3 పోరాట కేంద్రంలో గుడిసెలలో కరెంటు సదుపాయం లేని కారణంగా కరెంట్ లాగా




ఉపయోగపడేలా సోలార్ సహాయంతో టీవీ, ఫ్యాను, బల్బులను వెలిగించుకొని వినియోగించుకుంటున్న గుడిసేవాసి టీవీని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్ ,గుడిసెవాసి లక్కీ కుటుంబాన్ని ఈ సందర్భంగా రవీంద్ర చారీ వారిని అభినందించారు.

# శంబిపూర్ రాజ్ లీడర్ కాదు.. కేసీఆర్ ఇంట్లో పనోడు...

**- చిరుమర్తి రాజు**

**కూకట్‌పల్లి, నవంబర్ 20 (వెలుతురు):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజ్ అసలు లీడరే కాదని కెసిఆర్ ఇంట్లో పనోడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై శంబిపూర్ రాజ్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ బుధవారం బాలకృష్ణ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చిరుమర్తి రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ ప్రజల ఆశీర్వాదంతో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ వెంటే ప్రజలు ఉన్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి పిఎసి ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించిందని అన్నారు.

శంబిపూర్ రాజ్ మాట్లాడిన మాటలు చూస్తుంటే వారికి మతి భ్రమించి, అధికారం కోల్పోయిన భ్రమలో తన నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. మీరు చేసిన అరాచకాలకు, మోసాలకు మిమ్మల్ని ప్రజలు తిరస్కరించి ఫామ్ హౌస్ కు పరిమితం చేసిన తీరు మారలేదన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ దృఢ సంకల్పంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తన్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకొని రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లు అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో రోజువారి ఆదాయం 18 వేల 500 కోట్లు రాగ అందులో ప్రభుత్వ అధికారుల జీతాలు, పెన్షన్లు 6500 కోట్లు పోగా మిగతావి కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు గా సీఎం రేవంత్ రెడ్డి కడుతున్నారని అన్నారు. అప్పులు ఉన్న రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలుగా విభజించి పాలించారని అన్నారు. కానీ తమ ప్రభుత్వ హాయంలో అందరూ సమానమే అని స్కూల్స్ ఒకే చోట పెట్టారని అన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల కోసం కష్టపడి నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి నాయకుడే లేరని అన్నారు. నాయకుడే లేనివారు తమ పార్టీ గురించి మాట్లాడడం హాస్యాస్పదకంగా ఉందన్నారు. పక్క



అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు భేరసారాలాడారు. అయితే శంబిపూర్ రాజు కబ్జాదారుడని అతని వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించలేదన్నారు. తమ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రతిరోజు నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారని అన్నారు. అది జీర్ణించుకోలేక మీరు నోటికొచ్చినట్టు మాట్లాడడం సమంజసం కాదన్నారు. ప్రజలు తమ ప్రభుత్వాన్ని దీవించి అక్కున చేర్చుకొని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు నిత్యం ప్రజల్లో నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వచ్చి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కూకట్ పల్లి ప్రజలు గౌరవించి, ప్రేమించి ఎమ్మెల్యేగా గెలిపించిన కృష్ణారావు తొలుత కూకట్పల్లి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు కల్పించిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కనీసం ఒక్క ఉద్యోగమైన కల్పించారని ప్రశ్నించారు. నేడు నిరుద్యోగులు తమ ప్రభుత్వ హయాంలో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.

# వెంకటగిరి దైవ సన్నిదానంలో ఘనంగా అయ్యప్ప పూజలు

**యూసుఫ్‌గూడ, వెలుతురు:**
హైదరాబాద్ జూబ్లిహిల్స్ సమీపంలోని వెంకటగిరిలో గల అయ్యప్ప దైవ సన్నిదానంలో నిత్య పడిపూజలు ఘనంగా జరుగుతున్నాయి.. శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి మండల పూజల్లో భాగంగా నిత్య అభిషేకాలు.. హెూమాలు నిర్వహిస్తున్నారు.. ఉదయం 6 గంటలకు గణపతి హెూమము అర్చన, అయ్యప్పకు అభిషేకాలు, అనంతరం రాత్రి వేలలో అయ్యప్ప పడిపూజలు నిర్వహిస్తున్నారు.. సంతోష్ శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పూజా కార్యక్రమానికి భక్తులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కుంటున్నారు.. ఈ సందర్భంగా బుధవారం అయ్యప్పకు ఇష్టమైన వారం కాబట్టి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప మాలలు ధరించారు.. ఈ సందర్భంగా సంతోష్ శర్మ గురు స్వామి మాట్లాడుతూ... పవిత్ర మాసంలో అయ్యప్ప మాల దరించి నిష్ఠ నియమాలతో 101 రోజులు 41 రోజులు స్వామివారిని లోక కళ్యాణార్థం భక్తులు వేడుకుంటారని ఆయన తెలిపారు.. స్వామివారి దీవెనలు ప్రజలపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.

ఈ నెల 16 వ తేది నుండే ఆలయంలో మండల పూజలు మొదలయ్యినట్టు ఆయన తెలిపారు.. ఈ నెల 26 వరకు ప్రతీ రోజు ఉదయం హెూమ అభిషేకాలతో పాటు రాత్రి



పడిపూజలు ఉంటాయని తెలిపారు.. రాత్రి పడిపూజలకు వచ్చే భక్తులకు అయ్యప్ప స్వాములకు అల్పహార ప్రసాదాలు కూడా ఉంటాయని ఆయన అన్నారు.. ఆసక్తి గల భక్తులు ఉంటె దైవ సన్నిదానంలో పడిపూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు గురు స్వామి.. ఈ మాల దారణ కార్యక్రమంలో సందీప్ గురు స్వామి, వేణు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, శ్రీశైలం స్వామి, సురేంద్ర యాదవ్ స్వామి, రామాంజీ గురుస్వామి, విజయ్ గురుస్వామి, గంగాధర్ స్వామి, గణేష్ స్వామి, నూతనంగా మల ధరించిన స్వాములు, భక్తులు, తధితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు..

# మాదిగ జాతి ద్రోహి రేవంత్ రెడ్డి

**డిసెంబర్ 5న జరగబోయే మాదిగ విద్యార్థుల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహా సభను జయప్రదం చేయండి**

**నాని భానుప్రసాద్**

**ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**శంకర్‌పల్లి, నవంబర్ 20 (వెలుతురు):**
ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు అత్యున్నత ధర్మాసనం ఎస్సీల వర్గీకరణ చేసుకొనే అధికారం రాష్ట్రాలకు కలదు అని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేస్తూ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఇప్పటివరకు మూడు నెలలు కావస్తున్న వర్గీకరణ చేయకపోవడంతో పాటు వర్గీకరణ వ్యతిరేకుల శక్తికి తలొగ్గి దానిపై ఎటువంటి స్పందన లేకుండా ఉపాధ్యాయ ఉద్యోగాల లో వర్గీకరణ అమలు చేయలేదు. గ్రూప్ 4 ఉద్యోగాలలో మరియు గ్రూప్ 1 మెయిన్స్ లో అదేవిధంగా గ్రూప్ 3 ఎగ్జామ్స్ కూడా పెట్టారు. ఈ విధంగా వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలన్నీ భర్తీ చేసుకుంటూ పోతే మాదిగ మరియు




మాదిగ ఉప కులాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టిఈ రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా డిసెంబర్ 5వ తారీఖున ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగల మహాత్మ గౌరవ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. కాబట్టి ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి విద్యార్థులు మరియు నిరు ద్యోగులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.




## కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

**వనస్థలిపురం, నవంబర్ 20 (వెలుతురు):**
హయత్ నగర్ డివిజన్ శారదా నగర్ లో బుధ వారం నాడు సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో కార్తిక సమారాధన వనభోజనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కులమతాల కు అతీతంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన భోజనాల కార్యక్రమంలో అందరూ కలసి సమారాధన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఫోరం సంబంధించిన ఏ అభివృద్ధి కార్యక్రమం అయిన ఖచ్చితంగా సహకరిస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు వీఆర్కే హనుమంతరావు, కార్యదర్శి సిహెచ్ హరిప్రసాద్ , ఫౌండర్ సభ్యులు కె.జగన్నాధరావు , కాలనీ సెక్రటరీ కె.ఎల్.ఎన్ రావు , డివిజన్ ఆసరా ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి,సెక్రటరీ హరినాథ్ బాబు, ఆలయ కమిటీ సి.వి.సుబ్బారావు, బిజివి.ప్రసాద్ డాక్టర్ అప్పారావు, ఫోరం సభ్యులు, అధిక సంఖ్యలో సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## తన వ్యక్తిగత కార్యదర్శి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**ఎల్.బి.నగర్,నవంబర్ 20 (వెలుతురు):**
ఎల్.బి.నగర్,నియోజకవర్గం. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి (పిఏ)రోహిత్ వివాహ వేడుకలో బుధ వారం నాడు ఎంఎల్ ఏ దంపతులు పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే



దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కమలారెడ్డి దంపతులు పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల ధరించి దర్గాకు వెళ్లడం
# హిందూ మతాన్ని అవమానించడమే



**శంకర్పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బీర్ల సురేష్ కురుమ**

**శంకర్‌పల్లి, నవంబర్ 20 (వెలుతురు):**
అయ్యప్ప మాల ధరించి దర్గాకు వెళ్లడం హిందూ మతాన్ని అవమానించడమేనని శంకర్పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బీర్ల సురేష్ కురుమ అన్నారు. శంకర్‌పల్లిలో ఆయన వేలకర్ల సమావేశం లో మాట్లాడుతూ పరమ పవిత్రమైన అయ్యప్ప మాలను ధరించిన సినీ హీరో రామ్ చరణ్ తేజ అన్య మతస్తులకు చెందిన దర్గాను దర్శించు కోవడం ఏంటని ప్రశ్నించారు.

ఎంతో నిష్ఠతో, పవిత్రంగా మండల దీక్ష పూని నీరంతరం అయ్యప్ప స్వామిని నామస్మరణ చేసుకుంటారని గుర్తు చేశారు. అలాంటిది అయ్యప్ప స్వామి మాల ధరించిన సినీ హీరో రామ్ చరణ్ తేజ దర్గాను దర్శించుకోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.





# గురుకులంలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 20:**
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన గురుకుల కళాశాలలో పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనం, వక్తృత్వ పోటీ, ఉపన్యాస పోటీ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ఫణి కుమార్ మాట్లాడుతూ "విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కళాశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. పుస్తక ప్రదర్శ ఏర్పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. కాగా ఈ గ్రంథాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగే విధంగా డిక్షనరీలు, కథలు, జీవిత చరిత్రలు, విజ్ఞాన, సామాజిక, చరిత్ర, మనోవికాసం, ఆటలు, వ్యాకరణ సంబంధిత పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు డి.కొండల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తాలోని మున్సిపల్ కాంప్లెక్స్లో మున్సిపల్ కాంప్లెక్స్‌లో సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి వర్యులు పొన్నం.ప్రభాకర్, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డిలతో కలిసి మంగళవారం ప్రారంభించారు.

దీనిలోభాగంగా ఈ సెట్విన్ శిక్షణ కేంద్రంలో కుట్టు మిషన్ సెంటర్, బ్యూటిషన్ సెంటర్, కంప్యూటర్ ల్యాబ్, ఐటిఐ మెకానిక్స్ సంబంధిత కోర్సుల విభాగాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఇంట్లోనే కూర్చోని ఆదాయం పెంచుకోవడానికి శిక్షణ కేంద్రాల ద్వారా వివిధ రకాల శిక్షణ ఇస్తున్నట్లుతెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ శిక్షణ కేంద్రంలో అందించబడుతున్న వృత్తివిద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని వారు పేర్కొన్నారు.





# రూం టు రీడ్ సంస్థ గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శివ లింగం

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, అర్జున్ నాయక్ తండాలో బుధవారం రూం టు రీడ్ సంస్థ గ్రంథాలయ ప్రారంభోత్సవం జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.శివ లింగం, మండల విద్యాశాఖధికారి, బస్వరాజు, పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, రూం టు రీడ్ స్టేట్ మేనేజర్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది.

రూమ్ టు రీడ్ గగ్రంథాలయానికి సంబంధించి మరియు ఇన్స్ట్రక్షన్ ప్రోగ్రాంకి సంబంధించి ఈ రెండు కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా సద్వినియోగం చేసుకునేలా పుస్తకాలను వినియోగించుకోవాలని సీఐ శివలింగం చెప్పడం జరిగింది. మండల విద్యాశాఖధికారి, బస్వరాజు కార్యక్రమంను ఉద్దేశించి ఇంస్ట్రక్షన్స్ లో భాగంగా ఒకటవ తరగతి పిల్లల పైన ఎక్కువ దృష్టి పెట్టాలని అందుకు తోడుగా లైబ్రరీ పుస్తకాలను కూడా వాడుకోవాలని చెప్పారు.

గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను మరియు వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతిరోజు పిల్లలు టైం టేబుల్ ప్రకారంగా గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది.

ఇంస్ట్రక్షన్స్ మరియు లైబ్రరీకి సంబంధించిన మెటీరియల్స్ గురించి డీ కోటబుల్ బుక్స్ ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంతో ఉపయోగ పడుతుందని పుస్తకాలు పంపిణీ మరియు వినియోగం గురించి చెప్పడం జరిగింది. చిన్నారులు నాటకీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం సందర్భంగా అందించిన డీ కోటబుల్ బుక్స్ మరియు పేరెంట్స్ క్యాలెండర్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఇందులో భాగంగా జహీరాబాద్ పట్టణ సీఐ ఏ.శివ లింగం, ఎంఈఓ బసవరాజు, పాఠశాల హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బాల గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆర్. నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు జి.రమేష్, అపరంజిత, అంగన్వాడీ ఉపాధ్యారాలు సోని బాయి, రూమ్ టు రీడ్ లిటరసీ ఫెసిలిటేటర్ రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## యం.జె.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా
# ఏకగ్రీవంగా ఎన్నికైన నవీన్ కుమార్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
మాదిగ జర్నలిస్ట్ ఫోరం సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా కొనదొడ్డి నవీన్ కుమార్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని టీపీటీఎఫ్ భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో యంజెఎఫ్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పు రామస్వామి, దేవరంపల్లి అశోక్ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. జహీరాబాద్ ప్రాంత జర్నలిస్ట్ కొనదొడ్డి నవీన్ కుమార్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమించినందుకు పేరుపేరున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రత్యేకంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు



తనవంతు బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. జిల్లాలో ఉన్న మాదిగ జర్నలిస్టులకు వృత్తిపరంగా ఎలాంటి సమస్యలు వచ్చిన తాను అండగా ఉండి పోరాటం చేస్తానని తెలిపారు.

జహీరాబాద్ ప్రాంతానికి చెందిన నవీన్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల స్థానిక మాదిగ జర్నలిస్టులు మరియు తోటి జర్నలిస్టు మిత్రులు హర్షం వ్యక్తపరుస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

# గుడ్డోల్ల బాలరాజు కుటుంబ సభ్యులకి రూ.5000/- ఆర్థిక సహాయాన్ని అందించిన తోట కమలాకర్ రెడ్డి

**మిరుదొడ్డి వెలుతురు నవంబర్ 20:**
మిరుదొడ్డి గ్రామంలో ఇటీవల మరణించిన గుడ్డోల్ల బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూ 5000/- ఆర్థిక సహాయాన్ని అందించిన తోట కమలాకర్ రెడ్డి, ఈ సందర్భంగా తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ బాలరాజు గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన చురుగ్గా పాల్గొని అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరితో ప్రేమగా వ్యవహరించే వాడు ఏం కష్టం వచ్చిందో తెలియదు గానీ ఎవరికి చెప్పకుండా



ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు బాలరాజుకు నాలుగు సంవత్సరాల కూతురు ఉన్నందున ఆ అమ్మాయి చదువుల కోసం అన్ని విధాల ఆదుకుంటామని మాట ఇచ్చారు ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎవరు ఆత్మహత్య చేసుకోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని యువతకు పిలుపునిచ్చారు.



# ఘనంగా బిఆర్ఎస్వి జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రాకేష్ పుట్టినరోజు వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్వి ఇన్చార్జి రాకేష్ పుట్టినరోజు వేడుకలు జనతా గ్యారెంటీ జహీరాబాద్ టీం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా జనతా గ్యారేజ్ టీం సభ్యులు కేక్ కట్ చేసి శాలువా పూల మాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాకేష్ మాట్లాడుతూ నాయొక్క పుట్టినరోజును పురస్కరించుకొని నాకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ టీం జహీరాబాద్ అధ్యక్ష్యులు బండి మోహన్, సభ్యులు రవి కిరణ్, మాజీ సర్పంచ్ పిచ్చేరగడి, యెర్రోళ్ళ శివప్ప, హుగ్గెలి మధు, జంగిలి సంతోష్, ఆనంద్, మనోజ్, జగన్, ఇస్మాయిల్ షా, అభిమానులు, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## పలు వేడుకలలో పాల్గొన్న
# టిజిఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో బుధవారం జరిగిన పలు వేడుకలో టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ముందుగా తుమ్మనపల్లి గ్రామా కాంగ్రెస్





నాయకుడు నవాజ్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్పల్లి మండల్ పట్లూర్ గ్రామంలో ఝరాసంగం వాస్తవ్యులు గౌరీశంకర్ కోడలి సారీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ వేడుకలో వారితోపాటు యువ నాయకులు బిజీ సందీప్, గోవర్ధన్ రెడ్డి, ఎండీ.నవీద్, ఎండీ.సమీ, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న
# టిజిఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎస్వి కన్వెన్షన్ హాల్లో యువజన యూత్ కాంగ్రెస్ నాయకులు అశ్విన్ పటేల్ సోదరుని వివాహ వేడుకలో టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, ఝరాసంగం



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, డీసీఎంస్ మాజీ ఛైర్మెన్ సిద్దన్న పటేల్ లతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో వారితోపాటు మాజీ కౌన్సిలర్ లు సతీష్, మోతి రాములు, మహమ్మద్ జహంగీర్, ఎంపీటీసీ జమీల్, ఎంపీటీసీ హఫీజ్, ఎండీ.బర్కత్, యువ నాయకులు బిజీ సందీప్, గోవర్ధన్ రెడ్డి నవీద్, సమీ తదితరులు యున్నారు.

# వివాహ వేడుకలకీ హాజరైన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పస్తాపూర్ లోగల ఎస్.వి.కన్వెన్షన్‌లో బుధవారం ఝరాసంఘం మండలం దేవరంపల్లీ వాస్తవ్యులు పట్లోళ్ళ మల్లన్న పటేల్ తనయుడు అరవింద్ కుమార్ – నిహారిక వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, చిరాగ్ పల్లి మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్



కాంగ్రెస్ మరియు యన్.యస్.యూ.ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆకస్మిక తనఖీచేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి.అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి,నవంబర్ 20 (వెలుతురు):
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి పెద్దపల్లి టౌన్ యందలి వీరాజ్ హాస్పిటల్ రెహమాన్ డెంటల్ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యొక్క ధరల పట్టికను, డాక్టర్ వివరాలు, సిబ్బంది వివరాలు, బయో మెడికల్ మేనేజ్మెంట్, శానిటేషన్, ఈక్విపమెంట్స్, రికార్డ్స్ పరిశీలించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ 2010 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేసుకొవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో పాటు డాక్టర్ బి. శ్రీరాములు, డిప్యూటీ డి. ఎమ్.ఎచ్.ఓ. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో పాల్గొన్నారు.

## ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రతిజ్ఞ

పెద్దపల్లి, నవంబర్ 20 (వెలుతురు):
ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను (18 నుండి 24 నవంబర్ 2024) పురస్కరించకుని డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి ఆదేశాలతో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ఆయుష్మాన్ భారత్ మందిరములు అనగా సబ్ సెంటర్లలో ఆంటీ మైక్రోబియల్ రిజిస్టన్స్ కార్యక్రమంపై అవగాహనలో భాగంగా అనవసరంగా యాంటీబయాటిక్స్ ఉపయోగించ



మని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా సంబంధిత మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ అనవసరంగా ఆంటీబయాటిక్స్ వాడవద్దని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆంటీబయాటిక్స్ వాడవద్దని అలా వాడిన యెడల శరీరంలో రెసిస్టెన్స్ వస్తుందని తిరిగి యాంటీబటిక్స్ వాడిన పనిచేయవని అన్నారు. దేవునిపల్లి జాతర యందు నిర్వహించుచున్న ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ల పరిశీలన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి కిరణ్ కుమార్ దేవునిపల్లి జాతరలో నిర్వహించుచున్న దేవునిపల్లి జాతరలో నిర్వహించుచున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేశారు ప్రజలకు ఆరోగ్య విషయంలో ఇబ్బంది కాకుండా తగిన సూచనలు చేశారు.

## గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి క్వాటర్ల కూల్చివేతలు నిలిపివేయాలి..

### అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల డిమాండ్..

గోదావరిఖని,నవంబర్ 20 (వెలుతురు):
గోదావరిఖని గాంధీ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం మంగళవారం సాయంత్రం, నిర్వహించారు.ఈ సమావేశానికి హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ



కృష్ణ, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామర గట్టయ్య,ఏఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాములు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖనిలో అభివృద్ధి పేరిట రోడ్ల వెడల్పు కార్యక్రమానికి పూనుకున్నసింగరేణి యాజమాన్యం, ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా క్వాటర్లను తొలగించడం సరియైనటువంటి విధానం కాదన్నారు. కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి కార్మికుల అభిప్రాయంమేరకు వారికి సంతృప్తికరంగా కార్యక్రమం చేపట్టాలని అన్నారు. కార్మికసంఘాలు కార్మికులకు అండగా నిలబడాలని సింగరేణి యజమాన్యం అనుసరిస్తున్న ఏకపక్షనిర్ణయాలను వ్యతిరేకించాలని అన్నారు.సింగరేణి యాజమాన్యం పునరాలోచించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు,జక్కుల నారాయణ,ఈ నరేష్, ఆంజనేయులు,కృష్ణ ప్రసాద్,రత్నకుమార్, కుమార్.పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌ల క్రింద పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు

### -పవర్ గ్రిడ్ ఇంజనీర్ గౌతమ్

పెద్దపల్లి,నవంబర్ 20 (వెలుతురు):
400కేవి విద్యుత్ లైన్ ల క్రింద మంటలు పెడితే పెను ప్రమాదం సంభవిస్తుందని, హై టెన్షన్ విద్యుత్ లైన్ల క్రింద ఉన్న పంట పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ ఇంజనీర్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవి విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలను తగలబెట్టవద్దని, పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.
పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథని, కమాన్ పూర్, ఎలిగేడు మండలాల్లో చాలా గ్రామాలలో 400 కేవీ విద్యుత్ లైన్ల క్రింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు. పంట అవశేషాలను విద్యుత్ లైన్‌ల క్రింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు జంతువులు, మానవులకు హాని జరిగే అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్ లైన్‌ల క్రింద తగలబెట్టడం మానుకోవాలని గౌతమ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### ఈనెల26నదేశ వ్యాప్త నిరసనలో అన్ని వర్గాలు జయప్రదం చేయండి

### ట్రేడ్,యూనియన్ జాయింట్,యాక్షన్ కమిటీ పిలుపు

గోదావరిఖని, నవంబర్ 20 (వెలుతురు):
కార్మిక సమస్యలు పరిష్కరించాలని,నాలుగులేబర్ కోడ్ లను రద్దుచేయాలని,ప్రభుత్వరంగసంస్థలను కాపాడాలని,మోడీ ఫాసిస్టువిధానాలు నిరసిస్తూ ఈనెల 26న దేశవ్యాప్త నిరసనలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని,కడారి సునీల్,ఏఐటీయూసీ,వేల్పులకుమారస్వామి,సిఐటియు, తోకల రమేష్,టియుసిఐ,ఐ.క్రిష్ణ,ఇఫ్టు, కె.విశ్వనాథ్ ఇఫ్టు,రైతు సంఘంఅధ్యక్షుడు,గుమ్మడివెంకన్నలు పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అతి కొద్దిమందిచేతుల్లో దేశ సంపదకేంద్రీకృతం అయిందని,దీనితో ఆర్థికఅసమానతలు పెరిగి,ఉద్యోగ,ఉపాది అవకాశాలులేక అన్ని వర్గాలప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీప్రభుత్వం కార్పొరేట్,బహుళ జాతికంపెనీలకు వత్తాసుపలుకుతూ దేశసంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను వారికి ధారదత్తంచేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వంవేష,భాష, ఆహారపుఅలవాట్లపై ఆంక్షలువిధిస్తుందని, ప్రజాస్వామిక హక్కులను నిరాకరిస్తుందని అన్నారు. సోషల్ మీడియాలో కూడా తమఅభిప్రాయాలను వినిపించితేదాడికి పూనుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని,ఇలాంటి



విషపూరితమైన వాతావరణాన్ని కి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కార్మిక వర్గానికిపిలుపు నిచ్చారు. రాష్ట్రంలో బీడీ,హమాలి,భవన నిర్మాణం,గ్రామ పంచాయితీ,మిషన్ భగీరథ,స్కీంవర్కర్లు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ లకు శ్రమకు తగినవేతనాలు లేకపోవడంతో వారి బ్రతుకులు దుర్భరంగా మారాయని అన్నారు.
కార్మికులు పనిచేసే పరిశ్రమలలోకనీస సౌకర్యాలులేక అనారోగ్యాలకుగురై పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యానికి తమజీవితాలను బలి పెడుతున్నారు. రాష్ట్రంలోఫార్మ కంపెనీలను ఇతర భహులజాతికంపెనీల పరిశ్రమలను నెలకొల్పుటకు రేవంత్ రెడ్డి, సర్కార్, ప్రజల అభిప్రాయాలను, ఆలోచనలను పక్కకు పెట్టి నియంతృత్వంగా వ్యవహరిస్తూ,తమ హక్కులకోసం ఉద్యమిస్తున్నప్రజలపైనిర్బంధాన్ని,అణిచివేతను కొనసాగిస్తున్నాడు. ఇప్పటికైననుఇలాంటి తప్పుడువిధానాలకు స్వస్తిపలికికార్మిక, రైతుప్రయోజనాలవైపు ఆలోచనచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని కార్పొరేట్ శక్తులకు పాదసేవచేస్తున్నారని అన్నారు.దేశంలో రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు బడ్జెట్లో కోతవిధిస్తున్నారని ఇది మెజార్టీ ప్రజలకు వ్యతిరేకమైనదని అన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా తమ సమస్యలపరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నవంబర్ 26నాడు జరిగే దేశ వ్యాప్త నిరసనలో పాల్గొనాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి,ఎన్.నర్సయ్య, అడేపుశంకర్, ఈ.నరేష్, బి.అశోక్,గూడూరి వైకుంఠం, రాజమొగిలి,, గొల్లపల్లిచంద్రయ్య., పాల్గోన్నారు.

# చదువు,విజ్ఞానంకు ప్రాముఖ్యత ఇవ్వాలి..

### డా. పెండెం కృష్ణ కుమార్

సూర్యాపేట, నవంబర్ 20 (వెలుతురు):
ప్రస్తుత భారత దేశ రాష్ట్రపతి గౌరవనీయులు శ్రీమతి ద్రౌపది ముర్ము పిలుపుమేరకు రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక సమావేశమై ప్రశంసలు పొంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, సమాజ సేవకులు, రచయిత డా,, పెండెం కృష్ణ కుమార్ కొమ్మాల గ్రామంలోని జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలకు అనేక దేశ నాయకుల, సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, సావిత్రి బాయ్ పూలే, జవహర్ లాల్ నెహ్రు, చిత్రపటాలు, మెడికల్ కిట్లు, వాటర్ క్యాన్ , ఆట వస్తువులు స్కిప్పింగ్ రోప్స్, మల్టిపుల్ చెస్ గేమ్, వరల్డ్, ఇండియా తెలంగాణ మ్యాప్స్, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందరికి స్కూల్ బ్యాగ్స్ అందజేయడం జరిగింది. మరియు ఉపాధ్యాయులకు క్లాత్ బాగ్స్ అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఇన్చార్జ్ భాస్కర్ మాట్లాడుతూ దాత పెండెం కృష్ణ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల క్రీడా సామాగ్రిని ,దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించి పాఠశాలను



సందర్శించడం మంచి విషయాలను చెప్పి విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపిందని, అది వారి భవిష్యత్తుకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని ,ప్లాస్టిక్ రహిత సమాజంకొరకు వారి కృషి ఎంతో ప్రశంసదాయకమని, వందలాది పాటశాలల్లో చేసిన సేవలు ఎంతగానో ఉపయోగపడ తాయని అన్నారు. 333 పాత్రలలో హిస్టారికల్, మైథాలజికల్, సోషల్, ఫ్రీడమ్ ఫైటర్స్, స్త్రీ, పురుష అన్ని రకముల పాత్రలలో నటించిన డా,, పెండెం కృష్ణ కుమార్



అభినందనీయులు అన్నారు.
ఈ కార్యక్రమంలో బండారి శేఖర్, భాస్కర్, స్నేహలత, సంధ్యారాణి, సూర్య, హరీష్, మాధవి, లింగయ్య, మంగ, శ్రీను, సైదులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 లోపు అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రైవేట్ అంగన్వాడి భవనాలలో సైతం విద్యుత్ సరఫరా అభ్యర్థులు చేపట్టాలి

### అంగన్వాడి సెంటర్లకు విద్యుత్ సరఫరాపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,నవంబర్ 20 (వెలుతురు):
జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.
బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడి సెంటర్లకు విద్యుత్ సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 700 పైగా అంగన్ వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా, ఫ్యాన్, లైట్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, ఈ పనులు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలని, ప్రైవేట్ అంగన్వాడి భవనాలలో సైతం ఈ వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేక మీటర్ల ఏర్పాటు చేయాలని, దానికి అవసరమైన నిధులు కలెక్టరేట్



నుంచి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు రెండు ఫ్యాన్ లు, 3 ట్యూబ్ లైట్లు , ఫ్లగ్ పాయింట్, వైరింగ్ మొదలగు ఏర్పాట్లు కూడా స్థానిక ఎలక్ట్రీషియన్ తో చేయించాలని, దీనికి అయ్యే ఖర్చు ప్రతిపాదనలు నవంబర్ 30 నాటికి సమర్పిస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న డైరెక్టర్ల సమావేశంలో గుర్తింపు సంఘం,ఏఐటియుసి, మారుపేర్లపై చర్చించాలి.

గోదావరిఖని, నవంబర్ 20 (వెలుతురు):
ఈనెల 28న డైరెక్టర్ల తో జరగనున్న స్ట్రక్చర్ మీటింగ్ లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మరుపేర్ల సమస్యను మొదటి అంశంగా తీసుకురావాలని మారుపేర్ల కారణంగా ఉద్యోగాలకు దూరమైనడిపెండెంట్ల డిమాండ్చేశారు.
ఈ మేరకు గోదావరిఖని చౌరస్తాలో బుదవారం రామగుండం, శ్రీరాంపూర్, మంచిర్యాల, భూపాల్,పల్లి, కార్మికుల డిపెండెన్స్ ఏకమై సమావేశం నిర్వహించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య కారణంగా ఉద్యోగాలకు దూరమైన భాదితులు న్యాయం చేయాలని ప్ల కార్డులతో సింగరేణి యాజమాన్యంను వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుపేర్ల కారణంగా తానువిజిలెన్స్ సమస్యను ఎదుర్కొంటూ గత 10 సంవత్సరాలుగా తమ తండ్రుల ఉద్యోగాలను పొందకుండా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి. యాజమాన్యం,కార్మిక సంఘాలు తమపై దయవుంచి మారుపేర్ల సమస్యను పరిష్కారం చేయాలని, ప్రభుత్వం కూడా తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని వేడుకున్నారు.
ఈ సమావేశంలో మారుపేర్ల డిపెండెంట్ భాదితులు పల్లె



సంతోష్, లక్క శ్రావణ్, టి,శ్రీనివాస్,సునీల్, మాచర్ల నవీన్,కుమార్,బాలుగౌడ,పొన్నం వెంకటేష్, హరీష్, కార్తీక్, ఎడ్లపల్లి ఆదినారాయణ,ఎస్.వెంకటేష్,బొడిగె శ్రీకాంత్,బోనుగొని శ్రావణ్,దుమ్మటి రాజు,సత్యం, కాసు బీరయ్య,వెంపటి సతీష్,రమేష్,బొడ్డుల రంజిత్,సందీప్,వెంకటస్వామి,వినయ్, పాల్గొన్నారు..




# అయ్యప్ప స్వాములకు శుభవార్త

## స్వాముల సేవలో టీజీఎస్ ఆర్టీసీ,గోదావరిఖని డిపో

**గోదావరిఖని, నవంబర్ 20 (వెలుతురు):**
కొలచిన వారికి కొంగుబంగారమై పిలిచినంతనే పలుకు శబరిమలై కొండలలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి పుణ్య దర్శనం కు వెళ్లే స్వాముల సౌకర్యార్థం పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని నుండి ఆర్టీసీ వారు మండల పూజకు జ్యోతి దర్శనంకు శబరిమలకై అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ డీలక్స్ ఎక్స్ప్రెస్ బస్సులను అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ వెల్లడించారు.శబరిమల యాత్రలకై ఆర్టీసీ బస్సు కావలసినవారు డిపో అధికారులను సంప్రదించగలరని శబరిమలకు బస్సు రిజర్వేషన్ చేయించుకున్న భక్తుల కు, టీ ఎస్ ఆర్టీసీ సంస్థ కేరళ రాష్ట్రంలో అయ్యప్ప స్వామి దర్శనం కోసం ప్రత్యేక వాలంటీర్ సిబ్బందిని ఏర్పాటు చేయబడిందని డిపో మేనేజర్ అన్నారు. ఒక ఆర్టీసీ బస్సు ని బుక్ చేసుకున్న వారికీ ఆ బస్సులో ఒక గురు స్వామికి, ఒక అటెండర్, పది సంవత్సరాలలోపు ఉన్న ఇద్దరూ మణికంఠ స్వాములకు, ఇద్దరూ వంట మనుషులకు, ఆ బస్సులో ఉచితంగా అనుమతించబడునని, అదే విధంగా, విజయవాడ శ్రీశైలం, వేములవాడ, మొదలైన పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఇవ్వబడునునని, టి ఎస్ ఆర్ టి సి, బస్సులు కావలనుకునే వారు, గురు స్వాములు అయ్యప్ప భక్తులు, గోదావరిఖని బస్ డిపో లో సంప్రదించగలరని గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం అన్నారు.

# యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 20 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారిని బుధ వారం నాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకున్నారు,



అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని లక్ష్మి నరసింహ స్వామి వారిని ప్రార్థించినట్లుగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలు, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు, ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటానికే సమగ్ర కుటుంబ సర్వేను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. మంత్రి శ్రీధర్ బాబు కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు,



**చిట్యాల, వెలుతురు నవంబర్ 20:**
నల్లగొండ రీజినల్ మేనేజర్ చేతుల నుండి ఉత్తమ డ్రైవర్ అవార్డు అందుకోవడం జరిగినది. మీ స్వామి ఉరుమడ్ల గ్రామం.

# సీఎం రేవంత్ నిర్లక్ష్యానికి 42 విద్యార్థి ప్రాణాలు

## గురుకులాల్లో కానరాని వసతులు : హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** నల్లగొండ జిల్లా కేతెపల్లి మండల పరిధిలోని బీసీ గురుకులంలో ఓ విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పాము కాటుకు గురై మరో గురుకుల విద్యార్థి ఆసుపత్రి పాలైన వార్త తీవ్రంగా కలిచివేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో చేరుతుండడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో కుక్కకాట్లు, ఎలుక కాట్లు, పాము కాట్లు సాధారణంగా మారడం దురదృష్టకరమన్నారు. విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలు తన వద్దనే ఉన్నా ముఖ్యమంత్రి ఏనాడు సమీక్ష చేయడని హరీశ్‌రావు మండిపడ్డారు. పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా పట్టించుకోడు... ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలైన పట్టించుకోడు. టీచర్లు కావాలంటూ విద్యార్థులు రోడ్డెక్కినా పట్టించుకోడు... పాముకాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులతో ఆసుపత్రుల పాలైనా పట్టించుకోడని విమర్శించారు. మీ 11నెలల కాలంలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి అని ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకోవాలని హరీశ్‌రావు కోరారు.

రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలన్నారు. విద్యాశాఖ ప్రక్షాళన అంటూ ప్రగల్భాలు పలకడం కాదు రేవంత్ రెడ్డి.. గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించి, విద్యాబోధన జరిగేలా చూడండి. అభం శుభం తెలియని చిన్నారుల ప్రాణాలు కాపాడండి అని హరీశ్‌రావు కోరారు.

# బలహీన వర్గాలకు చెందిన రైతు భూమిని ఆక్రమించుకున్న ఇండియా సిమెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## బీసీ కమిషన్లో ఫిర్యాదు చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్, నవంబర్ 20 (వెలుతురు):**
నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారులో ఉన్న బలహీన వర్గాలకు చెందిన బీసీ దారగాని వెంకటేశ్వర్లకు చెందిన భూమి సర్వే నెంబర్ 483లో 1.24 భూమిని గత 40 సంవత్సరాలుగా అతను సాగు చేసుకుంటున్న స్థానికంగా ఉన్న ఇండియా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం భూమిని అక్రమించేందుకు ప్రయత్నిస్తూ నాలుగు రోజుల క్రితం పరిశ్రమ వారు మంది మార్బలంతో యంత్రాలతో వచ్చి సాగు చేసుకుంటున్న భూమిని ధ్వంసం చేయడమే కాకుండా చుట్టూ ఉన్న కడీ లను పెన్సింగ్లను సైతం విరగగొట్టారు గతంలో కూడా ఈ పరిశ్రమలు ఇబ్బందులు పెడితే భూ యజమాని ధారగాని వెంకటేశ్వర్లు గారు మిర్యాలగూడ కోర్టును ఆశ్రయించగా ఆయనకి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని,జిల్లా కోర్టులో కూడా ఆయనకే అనుకూలంగా తీర్పునప్పటికీ బీసీ



రైతును ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అయనకు న్యాయం చేయాలనీ లింగంగౌడ్ ఫిర్యాదు చేశారు.

## పంచాయతీరాజ్ చట్టంలో కీలకమార్పు...

# ఇక కండిషన్ లేనట్లే...

**త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.**

**వెలుతురు హైదరాబాద్ బ్యూరో నవంబర్ 20:**
త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ఆ మేరకు ప్రస్తుతం ఉన్న పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు ఉన్న వ్యక్తులే అర్హులు. దీనితో చాలా మంది పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికీ పోటీచేసే అవకాశం కల్పించాలని క్షేత్ర స్థాయిలో డిమాండ్ వస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత చట్టానికి సవరణ చేయాలని భావిస్తున్నట్టు సెక్రెటేరియట్ వర్గాల్లో టాక్ నడుస్తున్నది.

### త్వరలోనే చట్ట సవరణ

ఇకపై ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించనుంది. ప్రస్తుత చట్టంలో జూన్1, 1995 తర్వాత మూడో సంతనం ఉన్న వ్యక్తులు పోటీచేసేందుకు అనర్హులు. ఈ నిబంధనను తొలగించాలని చట్టం నుంచి సవరించేందుకు సీఎం సానుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ




సమావేశాల్లో చట్ట సవరణ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ముందుగా సమగ్ర కుటంబ రాజకీయ, ఆర్థిక సర్వే పూర్తయిన వెంటనే, బీసీ జనాభా లెక్కింపు, రిజర్వేషన్లను ఫైనల్ చేయనున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీ, మున్సిపల్ చట్టాలను సవరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ చట్టంలో సర్పంచులపై వేటు వేసే అధికారం కలెక్టర్లకు అప్పటి ప్రభుత్వం కట్టపెట్టింది.

దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చినా బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన సర్పంచులపై కలెక్టర్లు వేటు వేసే నిబంధనను తొలగించాలని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.





# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ప్రభాకర్

**వెలుతురు, రాజన్నసిరిసిల్ల. నవంబర్ 20:** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురు నాథ్ రెడ్డి,డీజీపీ జితేందర్‌లతో పాటు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ ,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ్హా,ఎస్పీ అఖిల్ మహాజన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయం ప్రారంభం అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను తన చైర్‌లో కూర్చోబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిజిపి జితేందర్లు..

# చిల్లరగా మాట్లాడుతున్న రేవంత్

## సిఎం అన్న విసయం మరచి మాటలా

## అబద్దాలు,మోసాలతో అధికారంలోకి వచ్చారు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్,నవంబర్20(వెలుతురు న్యూస్):**
సీఎం అనే విషయాన్ని మరిచిపోయి రేవంత్ రెడ్డి చిల్లరగా, చీటర్‌గా మాట్లాడుతున్నారని విమర్శలు మాజీ మంత్రి,బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు.తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో టిడిపి ఎమ్మెల్యేలందరం రాజీనామా చేస్తే... రేవంత్‌రెడ్డి తప్పించుకొని తిరిగారని ఆరోపించారు. రేవంత్ మినహా తామంతా టీడీపీలోనే ఉంటూ తెలంగాణ కోసం చంద్రబాబుపై పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.
అబద్దాలు, మోసాలు, తప్పుడు ప్రమాణాలతో అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. హనుమకొండలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దయాకర్ రావుతోపాటు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. కాళోజీ నారాయణరావు గురించి గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి ఏ రోజైనా కలిశారా, పరిచయం చేసుకున్నారా అని నిలదీశారు. ఉద్యమం కోసం అనేకసార్లు కాళోజీని కేసీఆర్ కలిశారని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే బాబ్లీ ప్రాజెక్టుపై టిడిపి ఎమ్మెల్యేలు అప్పట్లో పోరాడితే రేవంత్ రెడ్డి తప్పించుకుని వచ్చారని గుర్తు చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాక్షసుడు అంటూ రేవంత్ మాట్లాడారని,ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం పోరాడే రాక్షసుడని కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం దేనికైనా తెగిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి దయాకర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి తరిమిస్తే రంగారెడ్డి జిల్లాలో పోటీ చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్, కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సంవత్సర కాలంలో మహిళల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడం పక్కన పెడితే రేవంత్ బంధువులు కోటీశ్వరులు అవుతున్నారని ఆరోపించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఏమి అమలు చేశారో చెప్పాలన్నారు. మహిళలకు 2500 నగదు, తులం బంగారం ఏమైందని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక గంజాయి మొక్క అని దాన్ని పీకేయడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారని కామెంట్ చేశారు. ప్రజా విజయోత్సవ సభకు ఎంతమంది మంత్రులు వచ్చారు అని దయాకర్ రావు గుర్తు చేశారు. సభకు మంత్రులతోపాటు స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి రాలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ల్యాండ్ మాఫియా అని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు అమ్మ అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సభ ఒక వంచన సభ అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి మండిపడ్డారు. నాలుగు లక్షల 25 వేల కోట్లు అప్పుచేసిన కేసీఆర్ వనరులు సృష్టించారని అన్నారు. రేవంత్ రెడ్డి 11 నెలల



కాలంలో 85 వేల కోట్లు అప్పు చేశారని ఇలా అప్పు చేసి ఏ పథకాన్ని అమలు చేయకుండా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిందన్నారు.

వరంగల్ సభతో రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. రేవంత్ రెడ్డి అన్నట్టు కొడంగల్‌లో కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అధికారులను ప్రజలు తొక్కుతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తు న్నారని రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ పౌరుషంతో మహిళలు తిరగబడతారని చెప్పారు. అల్లుడు కోసం ఫార్మసిటి, అన్నదమ్ముల కోసం ఫోర్త్ సిటీ కట్టబెట్టారని రెడ్డి ఆరోపించారు.అదానితో కుమ్మక్కై వియ్యం కునికి ప్రాజెక్టులు కట్టబెడుతున్నారాన్నారు.



# చుక్కా రామయ్యకు సిఎస్ జన్మదిన శుభాకాంక్షలు

హైదాబాద్,నవంబర్20(వెలుతురు న్యూస్): ప్రముఖ విద్యావేత్త, పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా ఆయకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు నేరుగా అయయను కలిసి శు భాకాంక్షలు తెలిపాఉ. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉదయం పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్యను ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు విద్యార్థులు తెలంగాణకు చెందిన ప్రముఖులు చుక్కాకు శుభాకాంక్షలు తెలిపారు.

# జూలూరుపాడులో నిలిచినపోయిన పత్తి కొనుగోళ్లు

### రహదారిపై బైఠాయించిన రైతులు.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (వెలుతురు న్యూస్): ఆరుగాలం కష్టపడి పంటలు పండించి మార్కెట్‌కు తీసుకొస్తే అధికారులు కొనుగోళ్లు నిలిపివేయడంపై రైతన్నలు కన్నెర్ర చేశారు. వ్యాపారుల తీరును నిరస్తూ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు వ్యవసాయ ఉప మార్కెట్‌లో వ్యాపారులు పత్తి కొనుగోళ్లను నిలిపివేశారు. దీంతో అధికారులు,



వ్యాపారుల నిబంధనలను నిరసిస్తూ రైతులు ఆందోళనబాట పట్టారు. జూలూరుపాడు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రసాయన పరిశ్రమలో ప్రమాదం

### ఒకరు మృతి....పలువురికి కార్మికులకు గాయాలు

హైదరాబాద్,నవంబర్20(వెలుతురు న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈ ఉదయం రసాయన ప్రమాదం చోటుచేసుకుంది. బాయిలర్ శుభ్రం చేస్తుండగా రియాక్టర్‌లో రసాయన రియాక్షన్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు అనిల్ (40) మృతి చెందగా, గోపి (23), శ్రీనివాస్ (25), బలరామ్ (30) అనే ముగ్గురు ఇతర కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై యాజమాన్యంపై నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు వస్తున్నాయి, దీంతో కార్మికులు, కుటుంబ సభ్యులు కంపెనీ ముందు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా, యాజమాన్యం నుండి బాధితుల కుటుంబాలకు ఏవైనా సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను టచ్ చేస్తే తెలంగాణ రాష్టం అగ్గి

### సిఎం రేవంత్ భాష మార్చుకోవాలన్న జీవన్ రెడ్డి

నిజామాబాద్,నవంబర్20(వెలుతురు న్యూస్): కేసీఆర్, కేటీఆర్‌లను టచ్ చేస్తే తెలంగాణ రాష్టం అగ్గిపాలవుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ జీవన్ రెడ్డి హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి ముందు తన గ్రామంలోని సంగతి చూసుకుంటే చాలని వ్యంగ్యంగా అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం వరంగల్ వేదికగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కారు పార్టీ శ్రేణుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అలాంటి వేళ.. ఆ పార్టీ అగ్రనేతలు వరుసగా స్పందిస్తున్నారు. బుధవారం నిజామాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ జీవన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభలో సీఎం రేవంత్.. రైతుల విషయంలో మాట్లాడినవన్నీ పచ్చి అబద్దాలు అని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయటం ఎవరికి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

మరో మూడు నెలల్లో కాంగ్రెస్ నేతలు బయట తిరగ లేరన్నారు. తెలంగాణను ఆంధ్రలో కలిపేందుకు సీఎం రేవంత్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలికిన పోలీసుల జాతకాలు పింక్ డైరీలో నోట్ చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

# గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు

### 26వ తేదీకి కోర్టు వాయిదా

హైదరాబాద్,నవంబర్ 20 (వెలుతురు న్యూస్): గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం.

# గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనం

### ప్రమాదం జరక్కుండా కూల్చివేతలు

### పరిహారం చెల్లించి కూల్చాలన్న ఓనర్

హైదరాబాద్,నవంబర్20(వెలుతురు న్యూస్): నగరంలోని గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేత చేటపట్టారు. చుట్టుపక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా బాహుబలి జాక్ క్రషర్‌తో అధికారులు భవనాన్ని కూల్చివేస్తున్నారు.

అయితే పక్కనే పెద్ద పెద్ద గుంతలు తీయడంతో ఈ భవనం గత రాత్రి ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భవనం పూర్తిగా డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు రిపోర్టు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భవనాన్ని కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే భవనంలో ఉన్నవారిని ఖాళీ చేయించి కూల్చివేతల పక్రియను మొదలుపెట్టారు. గతంలో బహదూర్‌పూరా, జీడిమెట్లలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఐదు అంతస్థుల భవనం పక్కకు ఒరగడంతో జీహెచ్‌ఎంసీ టౌన్‌ఎలానింగ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు 50 గజాల్లో ఐదు అంతస్తుల్లో భవనం నిర్మించడంపై జీహెచ్‌ఎంసీ సీరియస్ అయ్యింది. 60శాతం పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. సెట్ బ్యాక్ లేకుండా పిల్లర్లు తవ్వడం వల్లే పక్కనే ఉన్న ఐదంతస్తుల భవనం ఒరిగినట్లు నిర్ధారించారు. అనుమతి లేకుండా సెల్లార్ తవ్విన యజమానిపై కేసు నమోదు చేశారు.కాగా.. బిల్డింగ్ ఒరిగిపోవడంపై భవన యజమాని స్వప్న మాట్లాడుతూ.. పక్కన కొత్త నిర్మాణం చేసేవాళ్ళు సరిగా పిల్లర్ గుంతలు తీయకపోవడంతో తమ బిల్డింగ్ కుంగిపోయిందన్నారు. అధికారులు మాత్రం తమ బిల్డింగ్ కూల్చుతామంటున్నారన్నారు. మాకు న్యాయం చేసిన తర్వాత మా బిల్డింగ్ కూల్చాలి. ఊర్లో ఉన్న ఆస్తులు అమ్ముకుని ఇక్కడ ఈ బిల్డింగ్ కట్టుకున్నాము. పక్కన కన్‌స్ట్రక్షన్ వాళ్ళు చేసే తప్పు వల్ల మా బిల్డింగ్ కూలుస్తున్నారు' అంటూ స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు. గత



రాత్రి హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. గచ్చిబౌలిలోని సిద్ధిక్‌నగర్‌లో ఐదు అంతస్తుల భవనం ఉన్నట్టుండి పక్కకు ఒరిగిపోయింది. భవనాన్ని చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే భవనంలో ఉన్న వారికి సమాచారం ఇవ్వడంతో వారంతో భయంతో బయటకు పరుగులు తీశారు. ఒరిగిన బిల్డింగ్ పక్కనే ఇంకో నిర్మాణం చేపట్టగా.. పెద్ద పెద్ద గుంతలు తీయడంతో భవనం ఒక్కసారిగా పక్కకు ఒరిగినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని భవనాన్ని పరిశీలించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బిల్డింగ్‌లో ఉన్న వారిని హుటాహుటిన ఖాళీ చేయించేశారు. భవనం ఒరిగిన విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు అక్కడకు చేరుకున్నారు. అలాగే పలువురు ఒరిగిన భవాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ వార్త ఒక్కసారిగా వైరల్‌గా మారిపోయింది.

# భవిష్యత్ ఎజెండా సిపిఎస్ రద్దు

### ప్రధాన అంశంగా లెఫ్ట్ పార్టీల గుర్తింపు

న్యూఢిల్లీ,నవంబర్20(వెలుతురు న్యూస్): సిపిఎస్ రద్దు ఇప్పుడు ఎన్నికల ఎజెండాగా మారింది. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు లెఫ్ట్ పార్టీలతో పాటు అన్ని వర్గాలు మద్దతుగా నిలుస్తున్నాయి. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగులు ఎవరివైపు మొగ్గు చూపుతారన్న ఆసక్తి పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అంశాన్ని ఎజెండా పైకి తెచ్చారు.

ఇక్కడ బిజెపి ఓటమి పాలైతే సిపిఎస్ రద్దుకు సానుకూల పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పుడు దేశంలో ఓపిఎస్ అమలవుతున్న రాష్ట్రాల సంఖ్య ఐదుకు చేరింది. జమిలి ఎన్నికలు వస్తే సిపిఎస్ సమస్యను ఎన్నికల ఎజెండాగా మార్చాల్సిన అవసరముంది. ఇక్కడ కూడా ప్రధానంగా ఓపిఎస్ అమలుకు మోకాలు అడ్డం పెడుతున్న పార్టీ బిజెపి. మిగతా పార్టీలపై ఒత్తిడి పెంచగలిగితే సిపిఎస్ రద్దుకు గట్టి హామీ పొందగల అవకాశం వుంది. జాతీయస్థాయిలో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. జాతీయ ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాల్లో

శాసనసభలకు ఒకేసారి ఎనికలు నిర్వహిస్తే సిపిఎస్ వేడి తగలక మానదు. ఎన్నికల్లో ఆశించిన విధంగా సిపిఎస్ రద్దుకు కట్టుబడిన ప్రభుత్వాలు వచ్చినట్లైతే, సిపిఎస్ రద్దు విషయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు విస్మరించలేని ఒక అనివార్య పరిస్థితి ఏర్పడుతుంది. సిపిఎస్ రద్దు కావాలంటే దేశంలో ఈ సానుకూల పరిస్థితులే సమకూరాలి. ప్రస్తుత మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో సీన్ రివర్స్ కాక తప్పదని లెఫ్ట్ పార్టీలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ అంచనాలు వాస్తవ రూపం దాల్చాలంటే, జమిలి ఎన్నికలకు ముందు ఆయా రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సిపిఎస్ వ్యతిరేక ఉద్యమం ఊపందుకోవాలి. అందు కోసం సదస్సులు, సెమినార్లు, ధర్నాలు, ఆందోళనలు అవిశ్రాంతంగా జరుగుతూనే వుండాలి. చిన్న చిన్న అవరోధాలకే ఆగిపోకూడదు. పాలక వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తాయి. సిపిఎస్ వ్యతిరేక ఉద్యమాన్ని జగన్ ప్రభుత్వం అణచివేసిన తీరు దీనికి ఉదాహరణ. కాబట్టి జావగారిపోవడం కాదు. తట్టుకొని నిలబడాలి. అందుకు ఐక్య కార్యాచరణ అత్యవసరం. ఉద్యోగులు వారి సంఘాల మధ్య పూర్తిస్థాయి ఐక్యత సాధించడంతో పాటు కార్మిక సంఘాల సహకారాన్ని కూడా తీసుకోవాలి. వాస్తవానికి సిపిఎస్ చట్టం కాకుండా 2004 నుండి దాదాపు దశాబ్ద కాలం పాటు పార్లమెంట్‌లో పోరాడింది వామపక్షం. కాబట్టి సిపిఎస్ వ్యతిరేక ఉద్యమానికి వామపక్ష పార్టీలు, వాటి ఆధ్వర్యంలోని ప్రజాసంఘాలు నిజమైన మిత్రులు. ఈ విధమైన విశాల మద్దతు కూడగట్టగలిగితేనే ఉద్యోగుల సిపిఎస్ రద్దు కల నెరవేరుతుంది. కాబట్టి ఉద్యోగులు, వారి సంఘాలు ఈ దిశగా ఆలోచించి ఆచరణకు పూనుకోవడం నేటి కర్తవ్యం. అందుకు సిపిఎం ఎప్పటికీ పోరాడుతుందని ఆ పార్టీ నేతలు హామీ ఇస్తున్నారు.

# వ్యవసాయాభివృద్ధికి చేయూత

### మంత్రి పొంగులేటి వెల్లడి

ఖమ్మం,నవంబర్20(వెలుతురు న్యూస్): వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగుంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటి వరకూ కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు.

తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. ఎక్కడిక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రొయ్య పిల్లలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలతో మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచుకొని వాటి వేట ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఇదిలావుంటే ఉమ్మడి జిల్లాలో ఈసారి విస్తారంగా పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్నది. నాలుగేళ్ల నుంచి రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ వస్తున్నారు. గిట్టుబాటు ధరలు ఏటా పెరుగుతుండడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోయింది. పత్తి సాగుకు తక్కువ పెట్టుబడులు అవుతుండడంతో రైతులూ ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు. పత్తి తీత పనులు ప్రారంభం కావడంతో కూలీలకే కాదు ఆటోలు, ట్రాలీ యజమానులకూ గిరాకీ పెరిగింది. కూలీలు తీసిన పత్తిని రైతులు మార్కెట్లకు తరలిస్తున్నారు. ఆరు నెలల పాటు ఆటో, ట్రాలీ యజమానులకు డిమాండ్ ఉంటుంది.



సబ్‌యార్డులు ఉన్న దూరాన్ని బట్టి ట్రాలీ యజమానులు చార్జీలు వసూలు చేస్తున్నారు. కూలీలకు ఉపాధి లభిస్తున్నది. గతేడాది కంటే ఈ సారి ధరలు తక్కువగా ఉన్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు మార్కెట్లకు భారీగా పత్తి బస్తాలు తరలివస్తున్నాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిల్లుల్లో యాజమాన్యాలు పత్తి ఆరబెట్టుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి కల్పించారు. మద్దతు ధరకు మించి ట్రేడర్స్ ధరలు పెంచుతుండ డంతో రైతులు సబ్‌మార్కెట్లలో పంటను విక్రయిస్తున్నారు. నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు బయట మార్కెట్‌కే మొగ్గు చూపుతున్నారు.రైతులు కూలీలకు కిలోల చొప్పున లెక్కగట్టి కూలి చెల్లిస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నారు. సబ్‌యార్డుల్లో పత్తి లోడింగ్ చేసే కూలీలు రోజుకు రూ.వెయ్యి వరకు కూలి పొందుతున్నారు. ఒక్కో సబ్‌యార్డులో వందలాది మంది పనిచేస్తున్నారు.

# బస్సును ఢీకొట్టిన ట్రాక్టర్..

### ఐదుగురు విద్యార్థులకు గాయాలు

నాగర్‌కర్నూల్,నవంబర్ 20 (వెలుతురు న్యూస్): స్కూల్ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు 20 మంది విద్యార్థులతో స్కూల్‌కు వెళ్తుండగా.. ట్రాక్టర్ ఢీ కొట్టడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం ఉందా..?

### దమ్ముంటే ఆర్థికస్థితిపై తనతో చర్చ చేయాలి

### సిఎం రేవంత్‌కు మాజీ పిసిసి చీఫ్ పొన్నాల సవాల్

హైదరాబాద్,నవంబర్20(వెలుతురు న్యూస్): అసెంబ్లీలో బీఆర్ఎస్ ను ఎదుర్కొనే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై తనతో చర్చకు రావాలని సీఎం రేవంత్ కు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను తిట్టి పోయడం రేవంత్ రెడ్డికి సంబరమా అని ప్రశ్నించారు. రేవంత్ తీరుపై అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అయితే వేదిక ఏదైనా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం మారటం లేదని.. చివరకు అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఆయన ఇలాగే మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే భూగర్భ జలాలు పెరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలోనే పంట దిగుబడి సైతం పెరిగిందని పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద రేవంత్ కు అసలు అవగాహన ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం అని అభివర్ణించారు. ఆయన్ని అంతం చేయడం సీఎం రేవంత్ వల్ల అవుతుందా? అని మండిపడ్డారు. రేవంత్ లాంటి వాళ్ళు ఎంతో మంది వస్తారు.. పోతారు. బీఆర్ఎస్ మాత్రం అలానే ఉంటుందన్నారు. వరంగల్ లో కాళోజీ కళా క్షేత్రం కేసీఆర్ ప్రభుత్వ హయంలోనే నిర్మాణం అయిందన్నారు. ఆ క్రెడిట్ తీసుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలంటూ చరకలంటించారు. అయితే కేసీఆర్ మొక్క కాదు.. కానీ రేవంతే మొక్క అని ఆయన స్పష్టం చేశారు. అలాంటి మొక్కను వేళ్ళతో పీకేసే రోజు త్వరలోనే వస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హై కమాండ్ నియమిస్తే వద్దన్నామా? తీసేస్తే కూడా వద్దనమని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పష్టం చేశారు.

# బిఆర్‌ఎస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

### కెసిఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్

### అరెకపూడి గాంధీ రాజీనామా చేసి గెలవాలి: శంభీపూర్ రాజు

హైదరాబాద్,నవంబర్20(వెలుతురు): బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం హైదరాబాద్‌లో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని



నియోజకవర్గాల్లో విజయం సాధించిందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను తిట్టిన వారు ఎవరు కూడా బాగుపడ లేదన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి.. గాంధీ పేరుపెట్టుకున్న గాడ్సే అని శంబిపూర్ రాజు అన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరుపున పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆయన హాజరయ్యారు.

ఈసందర్భంగా శంబిపూర్ రాజు మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకొంటున్నారని ఎద్దేవ చేశారు. ఏం సాధించారని, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్సీ అన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... రాజకీయ ప్రస్థానం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల నుంచి మొదలైందని, కౌన్సిలర్‌గా గెలుపొంది కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. నాయకులు మారారే తప్ప... కార్యకర్తలందరూ బీఆర్ఎ?స పార్టీలోనే ఉన్నారని, కార్యకర్తలకు, నాయకులకు ఎలాం టి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

### - కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే

**ముంబై, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):**
దేశంలోని ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా చట్టం తీసుకురావాలని కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మందకొడిగా కొనసాగుతుండటంపై ఆయన స్పందించారు. ఉదయం 11 గంటల వరకు కేవలం 18 శాతం పోలింగ్ మాత్రమే నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగుతున్నాయని, కానీ ఓటింగ్ శాతం మందకొడిగా సాగుతుండటం ఏం బాగలేదని రాందాస్ అథవాలే వ్యాఖ్యానించారు. ఓటింగ్ శాతం మరింత పెరగాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి వ్యక్తి తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓ చట్టం రూపొందించాలని అభిప్రాయపడ్డారు. 'ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఎవరిది..?' అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. విజయం తమదేనని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని మొత్తం 288 సీట్లకుగాను 165 నుంచి 170 స్థానాలు అధికార మహాయుతి కూటమి గెలుస్తుందని చెప్పారు. స్పష్టమైన మెజారిటీతో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

## మహారాష్ట్రలో ప్రశాంతంగా ఎన్నికలు

**ముంబై, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. అయితే, ప్రస్తుతం మహా ఎన్నికలకు పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఓటింగ్ ప్రారంభమై నాలుగు గంటలైనా 20 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. ఉదయం 11 గంటల వరకూ 18.14 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఇక్కడ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకూ 31.37 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## మాజీ ఐపీఎస్ అధికారిపై పరువు నష్టం దాఖలు చేశా : ఎన్సీపీ నేత సుప్రియా

**ముంబై,నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** ఎన్సీపీ నేత సుప్రియా సూలే 2018లో బిట్‌కాయిన్ స్కామ్‌కు పాల్పడినట్లు మాజీ ఐపీఎస్ ఆఫీసర్ రవీంద్ర పాటిల్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత నానా పటోల్ కూడా ఆ కుంభకోణంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆ అంశంపై బుధవారం సుప్రియా సూలే రియాక్ట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె ఆ అంశంపై మాట్లాడారు. తనపై వచ్చిన



ఆరోపణలను సుప్రియా ఖండించారు. మాజీ ఐపీఎస్ ఆఫీసర్‌పై పరువునష్టం కేసు దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుప్రియా తెలిపారు. 2018లో బిట్‌కాయిన్ స్కామ్ డబ్బులతో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు సూలేపై ఆరోపణలు ఉన్నాయి. అయితే ఓటర్లను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని చెన్నై సహా తూత్తుకుడి, తిరునల్వేలి, తిరువావూరు, నాగపట్నం, కరైకల్ సహా పలు జిల్లాల్లో రాత్రి నుంచి ఎడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా.. రామనాథపురం, తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్కాసి, తిరువారూరు జిల్లాల్లో ఈరోజు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మరోవైపు కన్యాకుమారి జిల్లాలోని కన్యాకుమారి, పేచిపరై ప్రాంతాల్లోనూ విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. కరైకల్‌లో పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. తూత్తుకుడిలో మాత్రం కేవలం స్కూల్స్‌కు మాత్రమే సెలవు ఇచ్చారు. కళాశాలలు యథావిధిగా కొనసాగనున్నాయి. రానున్న ఐదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు అలర్ట్ ప్రకటించింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్‌ను ఢీకొట్టిన బీడబ్ల్యూ కారు : ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టు

**చెన్నై, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** ఓ బీఎండబ్ల్యూ కారు బైక్‌ను ఢీ కొట్టి కొట్టడంతో ఓ వీడియో జర్నలిస్ట్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి తమిళనాడు చెన్నైలో చోటుచేసుకుంది. పాండి బజార్‌కు చెందిన ప్రదీప్ కుమార్.. ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్‌లో కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు. పార్ట్‌టైమ్‌గా రాత్రి సమయంలో ర్యాపిడో డ్రైవర్‌గానూ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

మంగళవారం రాత్రి రైడ్‌లో ఉన్న సమయంలో అతడి బైక్‌ను మధురవాయల్ తాంబరం ఎలివేటెడ్ బైపాస్‌పై వేగంగా వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. అనంతరం అలాగే వంద మీటర్ల వరకూ ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ప్రదీప్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. అక్కడ పూర్తిగా ధ్వంసమైన బైక్‌ను గుర్తించారు. ప్రమాదం జరిగిన వంద మీటర్ల దూరంలో కుమార్ డెడ్‌బాడీని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు.

## ట్రక్కులకు నిప్పు పెట్టిన మవోయిస్టులు

**న్యూఢిల్లీ, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):**
జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహార్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహార్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది.

ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు.

# ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

### గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా
### ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా
### వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా
### అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్
### నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు
### ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది
### ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):**
గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పు చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. "వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర



రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. "మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం" అని తెలిపారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

### - జనవరి 22కి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):**
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

చిదంబరం తరఫున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ




న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.

# నన్ను చంపేలా ఉన్నారు.. కాపాడండి..?

### కువైట్ నుంచి వీడియో విడుదల చేసిన మహిళ

**అమరావతి, నవంబర్ 20 (వెలుతురు న్యూస్):** నన్ను చంపేసేలా ఉన్నారు.. కాపాడండి' అంటూ కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, ఎల్లమెల్లికి చెందిన కుమారి అనే మహిళ కువైట్ నుంచి వీడియో విడుదల చేసింది. కువైట్ వెళ్లి అక్కడ పడుతున్న చిత్రహింసలపై రహస్యంగా వీడియో తీసి తన బంధువులకు పంపింది. 'నాకు సరిగా తిండి పెట్టడంలేదు, చంపేసేలా ఉన్నారు.. నన్ను కాపాడి పిల్లల వద్దకు చేర్చాలంటూ' మహిళ కన్నీటి పర్యంతమవుతోంది. గండేపల్లి మండలం, యల్లమిల్లి గ్రామానికి చెందిన కుమారికి 19 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఈమెకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. భర్త వెంకటేశ్ ఐదేళ్ల క్రితం మృతి చెందడంతో సంపాదన చాలక కువైట్ వెళ్లాలని నిర్ణయించుకుని.. పాలకొల్లుకు చెందిన ఎం.సుధాకర్ అనే ఏజెంట్ సహాయంతో కువైట్‌లో ఓ ఇంట్లో పనిమనిషిగా ఉద్యోగంలో చేరింది. కువైట్ వెళ్లిన ఏడు నెలల



కాలంలోనే తాను పలు సమస్యలు ఎదుర్కొంటూ, చిత్రహింసలకు గురవు తున్నట్టు వీడియో ద్వారా బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తనను ఎలాగైనా కాపాడాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటోంది. కాగా పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన ఎందరో తెలుగువాళ్లు మోసపోతున్నారు. అక్కడ కష్టాల్లో కూరుకుపోతున్నారు. ఇలాంటి బాధితులను ఆదుకునేందుకు మంత్రి నారా లోకేశ్ ఆపన్న హస్తఅందిస్తున్నారు. వారి చీకటి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సాయం చేస్తున్నారు. తన దృష్టికి వస్తున్న సమస్యలపై వెంటనే స్పందిస్తున్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఏజెంట్ల ద్వారా మోసపోయి గల్ఫ్‌లో చిక్కుకున్న దాదాపు 20 మందిని స్వస్థలాలకు రప్పించారు. తాము ఇబ్బందుల్లో ఉన్నామని వాట్సాప్, ఎక్స్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్‌లు పంపిన వారికి అండగా నిలిచారు. ప్రభుత్వ పరంగానే కాక టీడీపీకి అనుబంధంగా పని చేసే ఎన్నారై టీడీపీ బృందాలను రంగంలోకి దించి కష్టాల నుంచి గట్టెక్కించారు. ఇలా లోకేశ్ నుంచి సాయం పొందిన బాధితులు.. ముగిసి పోయిందనుకున్న తమ జీవితాల్లో ఆయన వెలుగులు నింపారని అంటున్నారు.

# తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉండాలి

### చెన్నైలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

**చెన్నై,నవంబర్ 20 (వెలుతురు న్యూస్):**
తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉండాలని ఆ పార్టీకి చెందిన విజయనగరం ఎంపీ, అండమాన్, తమిళనాడు సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జ్ కలిశెట్టి అప్పలనాయుడు ఆకాంక్షించారు. చెన్నై టీడీపీ విభాగం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్నానగర్ టవర్ క్లబ్‌లో ప్రారంభించింది. ఇందులో ఎంపీ కలిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేశారు.చెన్నై టీడీపీ ఫోరం సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని, గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారని ప్రశంసించారు. నగరంలోని ప్రజలను చైతన్యవంతుల్ని చేసి పార్టీ సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. టీడీపీలో కార్యకర్త అయిన తనను పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ గుర్తించి, విజయనగరం ఎంపీ స్థానాన్ని తనకిచ్చారన్నారు. పార్టీ మనకు ఏం ఇచ్చిందని కాకుండా, పార్టీకి మనం ఏం చేశామన్నది ముఖ్యమన్నారు. తెలుగు ప్రజల గౌరవ ప్రతిష్ఠలు మరింతగా పెరిగేలా చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తారన్నారు.

### సామాన్య ప్రజలకు అండగా ఉంటాం: చంద్రశేఖర్

చెన్నైలోని సామాన్య తెలుగు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక వారధిగా ఉంటూ సామాజిక బాధ్యతతో కృషి చేస్తామని చెన్నై టీడీపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. చెన్నై నగరంలో అనేక



మంది తెలుగు ప్రజలు ఉన్నత స్థితిలో ఉండగా, మరికొందరికి రాజకీయ పలుబడి ఉందన్నారు. కానీ, కింది స్థాయిలో సామాన్య తెలుగు ప్రజలకు ఏదైనా సమస్య వస్తే, దాన్ని పరిష్కరించేవారు, సాయం చేసేవారు లేరన్నారు. ఇలాంటి సమయంలో తాము పార్టీపరంగా కాకుండా, ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ప్రారంభించి సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. చెన్నై నగరంలోని ప్రతి ఒక్క తెలుగువారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని, టీడీపీ గుర్తింపు కార్డు కలిగివుండటం ఒక గౌరవంగా, హక్కుగా భావించాలన్నారు. పార్టీ మనుగడ సాగించాలంటే కేవలం కార్యకర్తలు ఉంటే సరిపోరని, ఆర్థిక వనరులు కూడా ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ పార్టీకి



విరాళాలివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

### అండమాన్‌లో డిసైడింగ్ ఫ్యాక్టర్: మాధవ నాయుడు

అండమాన్‌లో టీడీపీ ఒక డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా మారిందని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు మాధవ నాయుడు అన్నారు. గతంలో అక్కడ టీడీపీ ఏ పార్టీకి మద్దతిస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలిచారని గుర్తు చేశారు. అలాగే, చెన్నైలో టీడీపీని అభివృద్ధి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు రామాంజనేయులు, మన్నూరు చలపతి, టీటీడీ స్థానిక సలహా మండలి మాజీ సభ్యుడు రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేత కనకాల నిర్మలమ్మ తన పింఛను డబ్బుల నుంచి పార్టీ నిధికి రూ.2 లక్షలు, మన్నూరు చలపతి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు.





## అరటికాయ వేపుడు

**కావలసినవి:**
అరటికాయలు రెండు
నూనె 4 స్పూన్లు
ఉప్పు కారం తగినంత
తరిగిన ఉల్లిపాయ ఒకటి

**వండే విధానం:**
మొదట బాణలిలో నూనె పోసి వేడి చెయ్యాలి. కూర మెత్తగా అవ్వకూడదంటె నూనె వేడి అవుతున్నప్పుడే అర చెంచా ఉప్పు వేసి చిటపట లాడె వరకూ అగాలి తర్వాత ఉల్లి పాయ ముక్కలు వెసి రెండు నిముషాలు వేపాక అరటికతయ ముక్కలు కూడా వెయాలి. బాగ కలిపి రెండు నిముషాలు ఉంచాలి. తర్వాత మెల్ల మెల్లగా వేపుతూ ఉండాలి. ముక్క మగ్గాక ఉప్పు వేసి తిప్పి, కారం వెసి వేయించుకొవాలి. రెండు నిముషాలు ఆగి మంట కట్టెస్తె కరకర లాడె అరటికాయ వేపుడు సిద్ధం.



**సూచనలు:**
1. కూర మెత్తగా అవ్వకూడదు అనుకుంటే కూర చేసేటప్పుడు మూత పెట్టకూడదు.
2. ఉల్లిపాయ లేకుండా కూడ కేవలం అరటికయలతొ కూడ చెస్కోవచ్చు.
3. వెల్లుల్లి ఇష్టపడె వారు ఆఖర్న కారం వెసెప్పుడు మూడు పాయలు వెల్లుల్లి దంచ్చి వేస్కొవచ్చు.వాసన రుచి చాలా బావుంటాయి.
4. పొద్దుతిరుగుడు నూనె బదులు కొబ్బరి నూనె, లెక ఒలివ్ నూనె కూడ వెస్కొవచ్చు. ఆరొగ్యానికి ఇంకా మంచిది.
5. అరటికాయ చెక్కు తీసి ఉప్పు కలిపిన నీటిలొకి తరుక్కుంటె ముక్క నల్లబడకుండా వుంటుంది.కూర చెసెప్పుదు నీరు వంపేసి బాగ విదిలించి నూనెలొ వెస్కొవాలి.

# అరటితో ఆహా!

అరటికాయను చూడగానే జిగటగా ఉంటుందని, కోయగానే నల్లగా మారిపోతుందని.. ఇలా రకరకాల కారణాలతో దీంతో వంట చేయడానికి అందరూ ఇష్టపడరు. కొద్దిగా ఓపిక చేసుకొని, వండే విధానాన్ని మార్చి, అదనపు దినుసులు జోడించి నోరూరించే వంటకాలు వండేయొచ్చు. అరటికాయతో ఈ వెరైటీ వంటలను ప్రయత్నించి చూడండి..

## కోఫ్తా కర్రీ

కావల్సిన పదార్థాలు: అరటికాయలు 3, బంగాళా దుంపలు 2, సెనగపిండి పావు కప్పు, ఉప్పు తగినంత, సన్నగా తరిగిన పచ్చిమిర్చి 2 టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పొడి పావు కప్పు, వేయించి



పొట్టు తీసిన పల్లీలు పావు కప్పు, నూనె వేయించడానికి సరిపడా, జీలకర్రపొడి, ధనియాల పొడి చెంచా చొప్పున;

**గ్రేవీ కోసం కావల్సినవి:**
యాలకులు 4, లవంగాలు 4, దాల్చిన చెక్క 2 మీడియం ముక్కలు, పసుపు అర టీ స్పూను, ఉల్లిపాయ ముక్కలు అర కప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ 2 టేబుల్ స్పూన్లు, టమాటా ముక్కలు పావు కప్పు, కారం పావు చెంచా, ఉప్పు తగినంత, గరం మసాలా పొడి ఒక టీ స్పూను, గిలక్కొట్టిన చిక్కటి పెరుగు 2 టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు పావు కప్పు, నూనె 2 టేబుల్ స్పూన్లు

**తయారీ విధానం:**
ముందు కోఫ్తాలను తయారు చేసుకోవాలి. అరటికాయ, బంగాళాదుంపల చెక్కు తీసి కాస్త పెద్ద ముక్కల్లా కట్ చేసుకోవాలి. వాటిని ఓ గిన్నెలోకి తీసుకుని సరిపడా నీళ్లు పోసి మరీ మెత్తగా కాకుండా ఉడికించుకోవాలి. వేడి చల్లారాక ఆ నీటిని వంపేసి ముక్కల్ని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో నూనె తప్ప కోఫ్తాల కోసం తీసుకున్న పదార్థాలన్నింటినీ వేసి బాగా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకొని కాగుతున్న నూనెలో వేసి వేయించుకుని పక్కన పెట్టుకోవాలి.

ఇప్పుడు గ్రేవీ తయారు చేసుకోవాలి. బాణలిలో నూనె వేడి చేసి అందులో యాలకులు, లవంగాలు, దాల్చిన చెక్క, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. తర్వాత అల్లంవెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, తగినంత ఉప్పు వేసి మంట తగ్గించాలి. రెండు నిమిషాల తర్వాత టమాటా ముక్కలు వేసి కొద్దిగా నీళ్లు చల్లాలి. కాసేపటికి టమాటా ముక్కలు కూడా మగ్గి నూనె పైకి తేలుతుంది. అప్పుడు గిలకొట్టిన పెరుగు, కాసిని నీళ్లు పోసి మూత పెట్టేయాలి. గ్రేవీ అంతా తయారయ్యాక ముందుగా వేయించి పెట్టుకున్న కోఫ్తాలు, గరంమసాలా వేసి బాగా కలిపి రెండు నిమిషాలు ఉడికించాలి. కొత్తిమీరతో గార్నిష్ చేసుకుంటే.. కోఫ్తా కర్రీ రెడీ అయినట్లే. ఇది రోటీ, వెజ్ బిర్యానీలతో చాలా బాగుంటుంది.

## బనానా దోశ

**కావల్సిన పదార్థాలు:**
అరటికాయలు 2, బియ్యం 4 కప్పులు, మినప్పప్పు ఒక కప్పు, కంది పప్పు ఒక కప్పు, పచ్చిశెనగపప్పు అర కప్పు, ఎండు మిర్చి 8, పచ్చిమిర్చి 5, ఉప్పు రుచికి తగినంత, ఇంగువ చిటికెడు, కరివేపాకు 2 రెమ్మలు, నూనె తగినంత;

**తయారీ విధానం:**
బియ్యం, పప్పులు, ఎండుమిర్చి, పచ్చిమిర్చిలను కలిపి 4 నుంచి 6 గంటల వరకు నాననివ్వాలి. నానిన పప్పులను శుభ్రంగా కడిగి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. దీనికి కరివేపాకు కలిపి రాత్రంతా నాననివ్వాలి. మరుసటి రోజు అరటికాయ తొక్క తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి.



ఒక పాన్‌లో నూనె వేడి చేసి అరటి ముక్కలను పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. వీటిని ముందురోజే తయారు చేసుకున్న పప్పు మిశ్రమంలో కలపాలి. ఇప్పుడు దోశ పెనం స్టౌ మీద పెట్టి నూనె వేసి దోశలా వేసుకొని అంచుల వెంబడి నూనె వేసి రెండు వైపులా కాల్చుకోవాలి. అంతే బనానా దోశ రెడీ. దీన్ని సాంబార్ లేదా చట్నీతో తీసుకుంటే ఎంతో రుచిగా ఉంటుంది. రెగ్యులర్‌గా తినే దోశలకన్నా వెరైటీగా కూడా ఉంటాయి.



## టిక్కీ

**కావల్సిన పదార్థాలు:**
అరటికాయ ఒకటి, బ్రెడ్ స్లైస్ 2, బచ్చలికూర పావు కప్పు, మ్యాంగో పౌడర్ (ఆమ్‌చూర్) అర టీ స్పూను, పెద్ద ముక్కలు, కారం రుచికి తగినంత, నూనె తగినంత, ఉప్పు సరిపడా;

**తయారీ విధానం:**
ముందుగా అరటికాయ తొక్క తీసి ఉడికించి, మెత్తగా చేసుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్‌లో నాలుగు వైపులా కట్ చేసుకున్న బ్రెడ్‌ను చిదిమి వేసుకోవాలి. తర్వాత ఉడికించిన అరటికాయ, కొన్ని నీళ్లు పోసి బాగా కలుపుకోవాలి. తర్వాత బచ్చలికూర, మామిడి పౌడర్, కారం, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని గుండ్రని ఉండలుగా చేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌ మీద నూనె వేడి చేసి దానిలో అరటికాయ ఉండలు వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించుకోవాలి. టమాటా సాస్‌తో వేడి వేడి అరటికాయ టిక్కీలను సర్వ్ చేయడమే!



## మసాలా ఫ్రై

**కావల్సిన పదార్థాలు:** అరటికాయలు 2, ఉల్లిపాయలు 2, పచ్చిమిర్చి 2, అల్లం వెల్లుల్లి ముద్ద ఒక టీ స్పూన్, గరం మసాలాపొడి 1/2 టీ స్పూన్, ఉప్పు, కారం రుచికి సరిపడ, కొత్తిమీర తరుగు పావు కప్పు, కరివేపాకు 2రెమ్మలు, నూనె 3 టేబుల్ స్పూన్లు, పసుపు చిటికెడు, పచ్చిశెనగపప్పు, మినప్పప్పు ఒక స్పూన్ చొప్పున, ఆవాలు 1/4 టీ స్పూన్, జీలకర్ర ఒక టీ స్పూన్, నిమ్మకాయ ఒకటి;

**తయారీ విధానం:**
ముందుగా అరటికాయలను ఉడికించుకుని పొడిపొడిగా మెదిపి పక్కన పెట్టుకోవాలి.మరీ మెత్తగా ఉడికించకూడదు. స్టౌ మీద పాన్ పెట్టి నూనె వేడి చేసి అందులో ఆవాలు వేసి చిటపటలాడనివ్వాలి. తర్వాత పచ్చిశెనగపప్పు, మినప్పప్పు, జీలకర్ర వేసి వేయించుకోవాలి. అవి వేగాక అందులో కరివేపాకు, సన్నగా కోసిన ఉల్లి పాయముక్కలు, పచ్చిమిర్చి చీలికలు వేసి వేయించుకోవాలి. తర్వాత చిటికెడు పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి వేయించుకోవాలి. ఇప్పుడు ఉడికించి మెదిపిన అరటికాయలను వేసి బాగా కలిపి ఒక 5 నిమిషాలు వేయించుకోవాలి. తర్వాత ఉప్పు, కారం, గరం మసాలా పొడి, కొత్తిమీర తరుగు వేసి బాగా కలిపి 2 నిమిషాలు ఉడికించి దించాలి. చివరగా అందులో నిమ్మరసం వేయాలి. అంతే కమ్మని అరటికాయ మసాలా ఫ్రై రెడీ. ఇది చపాతీలోకి చాలా బాగుంటుంది.



## అరటి పొడి

**కావల్సిన పదార్థాలు:**
అరటికాయ ఒకటి, సెనగపప్పు, మినప్పప్పు, ధనియాలు, కొబ్బరి తురుము పావు కప్పు చొప్పున, ఎండుమిర్చి 5, మెంతులు పావు చెంచా, ఆవాలు ఒక టీ స్పూను, నూనె పావు కప్పు, ఉప్పు తగినంత, కరివేపాకు రెమ్మలు 3, తాలింపు గింజలు ఒక టేబుల్ స్పూను, పసుపు పావు టీ స్పూను, చింతపండు కొద్దిగా;



**తయారీ విధానం:**
అరటికాయ చెక్కు తీసి ముక్కల్లా కోసి ఆవిరి మీద పది నిమిషాలు ఉడికించుకోవాలి. దాని వేడి చల్లారేలోపు బాణలిలో రెండు చెంచాల నూనె వేడి చేసి సెనగపప్పు, మినప్పప్పు, ఎండుమిర్చి, మెంతులు, ధనియాలు, కొబ్బరి తురుము, ఆవాలు వేయించుకోవాలి. వేడి చల్లారాక సరిపడా ఉప్పు కలిపి మిక్సీలో మెత్తని పొడిలా చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో మిగిలిన నూనె వేడి చేసి తాలింపు దినుసులు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. అవి వేగాక ఆవిరి మీద ఉడికించుకున్న అరటికాయను పొడిలా చేసి అందులో వేసేయాలి. రెండు నిమిషాల తర్వాత ముందుగా చేసిపెట్టుకున్న పొడి, పసుపు వేసి బాగా కలిపితే కమ్మని అరటికాయ పొడి రెడీ అయినట్టే. ఇది అన్నంలోకి చాలా బాగుంటుంది.

## వడలు

అరటికాయలు2
కార్న్‌ఫ్లోర్5 చెంచాలు
శనగపిండి 1 కప్పు
బియ్యం పిండి1/2 కప్పు
నూనె250 గ్రా,
ఉప్పు2 చెంచాలు,
పచ్చిమిర్చి6,
ఉల్లిముక్కలు1 కప్పు
వాము1/2 చెంచా
పసుపు చిటికెడు,
రస్కులపొడి1 కప్పు,
అల్లం వెల్లుల్లి పేస్ట్4 చెంచాలు.



ముందుగా అరటికాయ ఉప్పుపసుపు వేసి ఉడికించి తొక్క వలిచి దీనిలో పిండిలన్నీ కలిపి పచ్చిమిర్చి, ఉల్లి ముక్కలు వాము కలిపి నీళ్లు చేర్చి వడలు పిండిలా చేసుకోవాలి. దీన్ని వడలుగా తట్టి రస్కుల పొడిలో ముంచాక కార్న్‌ఫ్లోర్ ఒక కప్పు నీటిలో కలిపి దానిలో వడని ముంచితీసి నూనెలో వదలాలి. ఇవి వేగాక తీసి పళ్లెంలో పెట్టాలి. ఇలా పిండి అంతా వడలుగా తట్టి వేయించుకోవాలి.

## పొడికూర

అరటికాయలు2, నిమ్మకాయలు2,
కరివేపాకుకొంచెం, పచ్చిమిర్చి5,
ఆవాలు1 చెంచా, జీలకర్ర1 చెంచా,
మినపప్పు2 చెంచాలు,
శనగపప్పు2 చెంచాలు, ఉప్పు1 చెంచా,
నూనెఅరకప్పు, ఎండుకొబ్బరి2 చెంచాలు
పసుపుచిటికెడు, ఎండుమిర్చి2

అరటికాయ కడిగి తుడిచి నూనెరాసి స్టౌపై కాల్చాలి. నల్లగా వస్తుంది. వేడిదాన్ని అలా పావుగంట వుంచాలి. చల్లారాక తొక్క వలవాలి. ఇప్పుడు ఈ అరటికాయను చిదమాలి. పొడిపొడిగా పొట్టులా వస్తుంది. దీన్ని పక్కనపెట్టి బాణలిలో నూనె వేసి పోపులు వేయించి కొబ్బరి వేయించి ఉప్పువేసి కలిపి ఈ అరటిపొడిని వేసి కలిపి 5 నిముషాలు వుంచి దింపి చల్లార్చాలి. నిమ్మ కాయ రసం వేసి పసుపు వేసి కలిపి దీన్ని ఒక బౌల్‌లోకి తీసుకుని పెట్టుకుని చల్లార్చిన అరటిపొడిని వేసి కలపాలి.



## అరటికాయ పెరుగు పచ్చడి

**కావాల్సిన పదార్థాలు:**
అరటికాయలు1(పెద్దది)
పెరుగు2 కప్పులు
పచ్చి మిరపకాయలు2
ఎండు మిరపకాయలు2
జీలకర్ర, ఆవాలు1 టీ స్పూను
కరివేపాకు1 రెబ్బ
పసుపుకొద్దిగా
ఉప్పుతగినంత
నూనెసరిపడా



**తయారీ విధానం:**
ముందుగా అరటికాయ మొక్కల్ని నీళ్లలో ఉడకపెట్టుకోవాలి. మెత్తగా ఉడికిన ముక్కల్ని చిదిమి ఒక గిన్నెలో వేయాలి. అందులోనే సరిపడా ఉప్పు, పసుపు వేసి కలపాలి. తరువాత అందులోనే పెరుగు కూడా వేసి కలపాలి. గ్యాస్ మీద బాణలిలో సరిపడా నూనె పోసి బాగా వేడెక్కిన తర్వాత అందులో ఆవాలు, జీలకర్ర, పచ్చిమిరప కాయలు, కరివేపాకు, ఎండు మిరపకాయలు వేసి వేయిం చాలి. ఈ తాలింపుని అరటి ముక్కల పెరుగులో వేసి కలిపితే పెరుగు చట్నీ రెడీ.






## ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్స్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది 'ది లయన్ కింగ్'. ఈ క్రేజీ ప్రాజెక్టుకు ప్రీక్వెల్‌గా వస్తోంది 'ముఫాసా: ది లయన్ కింగ్'. ఇక ఈ మూవీ తెలుగు వర్షెన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు వాయిస్ ఓవర్ అందించిన విషయం తెలిసిందే. ఈ మూవీ డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. మహేశ్ తాజాగా ఎక్స్‌లో 'హకునా.. మటాటా' అంటూ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మరో నెల రోజుల్లో ఈ మూవీ రిలీజ్ కాబోతోందని.. ముఫాసాను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ రాసుకొచ్చారు. ఈ మేరకు ట్రైలర్‌ను ఈ ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం మహేశ్ ట్వీట్ వైరల్‌గా మారింది.

## రామ్‌పోతినేని సరసన భాగ్య శ్రీ బోర్సే



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.

## చైనాలో విజయ్ సేతుపతి చిత్రం మహారాజ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ. కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా



రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాను చైనా ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## ఇక థియేటర్ల ముందు సినిమా రివ్యూలకు నో

ఇటీవల కాలంలో థియేటర్ల ముందు యూట్యూబ్ ఛానళ్లు, కొందరు నెటిజన్లు రివ్యూలు ఇవ్వడం ఎక్కువైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ హడావుడి రివ్యూలు సినిమా ఫలితంపై ప్రభావం చూపిస్తున్నాయని తమిళ్ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. ఇలాంటి రివ్యూలను కట్టడి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.
సినిమా సమీక్ష పేరుతో వ్యక్తిగత దాడులు.. విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని ఖండిస్తూ.. సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేసింది. రివ్యూలు ఈ ఏడాది విడుదలైన చాలా సినిమాలపై ప్రభావం చూపించాయి. వీటిలో ప్రముఖంగా ఇండియన్ 2, వెట్టైయాన్, కంగువపై పబ్లిక్ టాక్, యూట్యూబ్ ఛానెళ్లు ఇచ్చే విశ్లేషణలు ఎంతో ప్రభావం చూపించాయి. సినీ పరిశ్రమకు తలనొప్పిగా మారుతున్న ఈ సమస్యను నివారించేందుకు అన్ని సంఘాలు కలిసి రావాలి. థియేటటర్ యజమానులు యూట్యూబ్ ఛానెళ్లను సినిమా థియేటర్ల ప్రాంగణంలోకి అనుమతించకూడదు. ఫస్ట్ డే.. ఫస్ట్ షో సమయంలో థియేటర్ల వద్ద పబ్లిక్ రివ్యూలను అనుమతించవద్దు. రివ్యూల పేరుతో నటీనటులు, దర్శకనిర్మాతలపై వ్యక్తిగత విమర్శలను ఖండిస్తున్నాం. ఇకపై ఇలాంటివి చేస్తే ఒప్పుకునేది లేదని హెచ్చరించింది.

## 29 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించారు. దాదాపు 29 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. అదే సమయంలో ఏఆర్ రెహమాన్ టీమ్‌లోని బాసిస్ట్ మోహిని దే సైతం భర్త మార్క్‌తో విడిపోతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. ఏఆర్ రెహబాన్ దంపతులు విడిపోయిన విడిపోతున్నట్లుగా



ప్రకటించిన కొద్దిగంటల్లోనే మోహిని సైతం డివోర్స్‌పై ప్రకటన చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మోహిని, మార్క్ సంయుక్త ప్రకటనలో పరస్పర అవగాహన ఈ నిర్ణయానికి వచ్చామని తెలిపారు. అయినా ఇద్దరం మంచి స్నేహితులుగా ఉంటామని.. జీవితంలో భిన్నమైన విషయాలను కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ముందుకు సాగేందుకు పరస్పర అంగీకారంతో విడిపోవడమే ఉత్తమమైన మార్గమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మోహిని కోల్‌కతా నివాసి కాగా.. ఆమె బాస్ ప్లేయర్. ప్రపంచవ్యాప్తంగా 40కిపైగా షోల్లో ఏఆర్ రెహమాన్‌తో కలిసి ప్రదర్శనలు ఇచ్చింది. ప్రస్తుతం ఆమె వయసు 29 సంవత్సరాలు. ఇక ఏఆర్ రెహమాన్ 1995లో సైరా భానును వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఖతీజా, రహీమా, అమీన్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ముగ్గురు పిల్లలకు పెళ్లయ్యింది. వైవాహిక బంధంలో ఏర్పడిన భావోద్వేగ క్షణం తర్వాత ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఏఆర్ రెహమాన్ న్యాయవాది తెలిపారు. ఒకరిపై ఒకరికి అమితమైన ప్రేమ ఉన్నా.. ఉద్రిక్తలు, ఆందోళనలు వారి మధ్య గ్యాప్‌ను పెంచాయని.. ఆ అగాధాన్ని పూడ్చేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు.

## ఓటీటీ ఫ్లాట్ ఫాంపైకి ఒకేసారి ఇద్దరు హీరోయిన్లు

ఆ ఇద్దరు భామలపై విరుచుపడ్డ నెటిజన్లు

సమంత, నయనతార ఇద్దరు టాప్ హీరోయిన్లే. ఇద్దరినీ తమ తమ అభిమానులు సౌతిండియా లేడీ సూపర్ స్టార్‌లుగా పిలుచుకుంటారు. అంత బాగానే ఉంది కానీ.. తాజాగా ఈ ఇద్దరు





ముద్దుగుమ్మలు టాప్ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో ఒకరు వెబ్ సిరీస్‌తో మరొకరు డాక్యుమెంటరీతో ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రెండిటికి పబ్లిసిటీ పీక్‌లో లభించిన రిజల్ట్ మాత్రం గొప్పగా రాలేదు. ఈ నేపథ్యంలోనే నెటిజన్లు ఈ ఇద్దరి భామలపై విరుచుకుపడుతున్నారు. ఇంతకీ ఏమైందంటే.. సమంత మయోసైటిస్‌తో ఆవేదన చెందుతూ సోషల్ మీడియాలో హైలెట్‌గా నిలుస్తున్న సమయంలోనే 'సిటాడెల్ హనీ బన్నీ' సిరీస్‌తో ముందుకొచ్చింది. అయితే ఈ సిరీస్ పెద్దగా ఎలాంటి ఇంపాక్ట్ చూపలేక పోయింది. అనారోగ్య సమస్యలున్నా సమంత ఈ సిరీస్ కోసం ఫిజికల్‌గా ఎంతో కష్టపడి పోరాట సన్నివేశాలను చేసింది. కానీ, సమంత చేసిన ఫైట్స్ సీన్స్ కంటే ఇందులోని ఆమె వరణ్ ధావన్‌తో కలిసి నటించిన ఒకటిరెండు రొమాంటిక్ సన్నివేశాల గురించిన ప్రస్తావనే ఎక్కువగా జరిగింది. దీంతో కొందరు సమంతని పబ్లిసిటీ ఫుల్, రిజల్ట్ నిల్ అంటూ ట్రోల్ చేస్తున్నారు.
మరోవైపు, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న నయనతారకి కూడా సేమ్ పరిస్థితి ఏర్పడింది. ధనుష్ కాంట్రవర్సీతో అందరి దృష్టి ఆమెపై పడింది. ఈ నేపథ్యంలోనే ఆమె నెట్ ఫ్లిక్స్ డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' రిలీజ్ అయ్యింది. దీనికి పలు సెలబ్రిటీలు మద్దతు తెలిపిన క్రిటిక్స్, ఆడియెన్స్ మాత్రం తీసి అవతల పడేశారు. అసలు పెళ్లి క్యాసెట్‌ను ఓటీటీకి అమ్మాలన్న చీప్ ఆలోచన నయనతారకు ఎందుకు వచ్చిందని నెటిజెన్స్ ట్రోల్ చేస్తున్నారు.



## మాలీవుడ్ మల్టీస్టారర్ కోసం మమ్ముట్టి, మోహన్‌లాల్

మాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న లీడింగ్ హీరోల్లో మమ్ముట్టి, మోహన్ లాల్ టాప్‌లో ఉంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ల కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుంది. సిల్వర్ స్క్రీన్‌పై అలాంటి సందడి కనిపించే టైం రాబోతుంది. మహేశ్ నారాయణన్ డైరెక్షన్‌లో రాబోతున్న ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ 150వ రోజు షూటింగ్ శ్రీలంకలో కొనసాగుతోంది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్లు ఫహద్ ఫాసిల్, కుంచకో బోబన్, నయనతార, ఆంటోజోసెఫ్, రెంజిపానికర్, షాహిన్ సిద్ధిఖీ, దర్శన్ రాజేంద్రన్, ప్రకాశ్ బెలవడి ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. శ్రీలంకలోని గ్రీనరీలో షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన స్టిల్స్‌తోపాటు మమ్ముట్టి అండ్ మోహన్ లాల్ టీం ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

## కేసు విచారణకు రాంగోపాల్ వర్మ డుమ్మా

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. ఈ నేపథ్యంలో పోలీసులు వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు.

అంతకుముందు తాను సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాడు వర్మ. విచారణకు సహకరిస్తానని చెప్పిన వర్మ పోలీసులను వారం రోజుల గడువు కోరాడు. వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినందుకు గాను మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాల్సిందిగా ఏపీ పోలీసులు వర్మకు నోటీసులు ఇవ్వగా.. మంగళవారం వర్మ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే అంతకంటే ముందే వర్మ ఏపీ హైకోర్ట్‌ను ఆశ్రయించి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే వర్మ క్యాష్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు వర్మ చేసిన వ్యాఖ్యల పట్ల పిటిషన్ కొట్టివేసింది. అలాగే అరెస్ట్ నుంచి తాము రక్షించలేమని వర్మ న్యాయవాదికి కోర్టు స్పష్టం చేసింది. ఏదైనా ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని సూచించింది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com